జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 67 | హైదరాబాద్, డిసెంబరు 28 మంగళవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# మెడికల్ కాలేజీ ఏర్పాటుకు రూ.500 కోట్లు

## సింగరేణి కార్మికుల 50ఏళ్ల కల సాకారం కాబోతోంది: సీఎండీ




హైదరాబాద్: రామగుండం ప్రాంతంలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలన్న తెలంగాణ ప్రాంత ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరే శుభ తరుణం ఆసన్నమైంది. సీఎం కేసీఆర్ గతంలో ప్రజలకు రెండేళ్ల క్రితం ఇచ్చిన హామీ మేరకు రామగుండంలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు సింగరేణి సంస్థ రూ.500 కోట్లు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇవాళ కొత్తగూడెంలో జరిగిన చరిత్రాత్మక సింగరేణి 100వ వార్షిక సర్వ సభ్య సమావేశంలో బోర్డ్ తన అంగీకారం తెలిపింది. దీంతో రామగుండం ఏరియాలో మెడికల్ కాలేజీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు ఖరారైంది. వైద్య కళాశాలతో పాటు పూర్తి స్థాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి రామగుండం ప్రాంతంలో ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయనున్నట్టు సీఎండీ శ్రీధర్ తెలిపారు.

ఇటీవల సీఎం కేసీఆర్ సమక్షంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో సింగరేణి సంస్థ ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి 500 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి సూచించగా .. సంస్థ సీఎండీ శ్రీధర్ దీనిపై ప్రత్యేక చొరవ తీసుకొని ఈ నెల 10వ తేదీన బోర్డు ఆఫ్ డైరెక్టర్ సమావేశంలో ఈ ప్రతిపాదనను ఉంచగా, దీనికి బోర్డు తన ఆమోదం తెలిపింది. ఇవాళ జరిగిన వార్షిక సర్వ సభ్య సమావేశంలో కూడా ఈ ప్రతిపాదనకు ఏకగ్రీవ ఆమోదం లభించింది. సింగరేణి నిధులతో ఏర్పాటు చేసే ఈ వైద్య కళాశాల మరియు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో హైదరాబాద్ వంటి పట్టణాల్లో లభించే అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య విభాగాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు కూడా అందజేయనున్నారు. దీనివల్ల సింగరేణి కార్మికులు, రిటైర్ అయిన కార్మికులు, వారి కుటుంబీకులకే కాకుండా పెద్దపల్లి, మంచిర్యాల, భూపాలపల్లి, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాల ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాంత విద్యార్థులకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ అందుబాటులో ఉండాలన్న కార్మికుల, స్థానికుల చిరకాల కోరిక మరో రెండేళ్లలో సాకారం కానుంది.

# తెలంగాణలో విజృంభిస్తున్న ఒమిక్రాన్ కేసులు..

## కొత్తగా 12 కేసులు నమోదు..





హైదరాబాద్: దేశంలో కరోనా మహమ్మారి నుంచి ఇప్పుడిప్పుడు ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో కొత్త వేరియంట్ మరింత ఆందోళనకు గురి చేస్తోంది. ఇక భారత్‌లో క్రమ క్రమంగా కేసుల సంఖ్య పెరుగుతోంది. ఇక తాజాగా తెలంగాణ రాష్ట్రంలో ఒమిక్రాన్ వేరియంట్ విజృంభిస్తోంది. రోజురోజుకు కేసుల సంఖ్య పెరిగిపోతున్నాయి. సోమవారం కొత్తగా 12 ఒమిక్రాన్ కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకు తెలంగాణలో ఒమిక్రాన్ కేసుల సంఖ్య 56కు చేరింది. కేసులు ఇంకా పూర్తిగా తగ్గిపోకముందు కొత్త వేరియంట్ వచ్చి ఆందోళనకు గురి చేస్తోంది. సౌతాఫ్రికాలో వెలుగు చూసిన ఒమిక్రాన్ ప్రపంచ దేశాలను సైతం మరోసారి వణికిస్తోంది. భారత్‌లో ఈ ఒమిక్రాన్ వైరస్ రోజురోజుకు చాపకింద నీరులా వ్యాపిస్తోంది. భారత్‌లో ఒమిక్రాన్ కేసులు పెరిగిపోతున్నాయి. దేశంలో కరోనా కేసులు తగ్గుతున్న క్రమంలో.. కొత్త వేరియంట్ ఒమిక్రాన్ దడపుట్టిస్తోంది. దేశంలో ఒమిక్రాన్ కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. భారత్‌లో ఇప్పటివరకు 578 ఒమిక్రాన్ కేసులు నమోదైనట్లు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించింది. దేశంలో 17 రాష్ట్రాల్లో ఒమిక్రాన్ కేసులు నమోదైనట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అయితే.. ఇప్పటి వరకు 151 మంది ఈ మహమ్మారి నుంచి కోలుకున్నట్లు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఎక్కువగా ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, గుజరాత్, రాజస్థాన్, తెలంగాణలో ఉన్నాయి. ఢిల్లీ అత్యధికంగా 142 కేసులు ఉండగా..

(మిగతా 3లో..)


# రూ.28,197వేల కోట్ల ...

# జలవిద్యుత్ ప్రాజెక్టుకు శ్రీకారం





హిమాచల్ ప్రదేశ్ : హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు ప్రధాని నరేంద్ర మోడీ.. 28,197 కోట్ల విలువైన 287 పెట్టుబడి ప్రాజెక్టులను ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ధౌలసిద్ధా హైడ్రోపవర్ ప్రాజెక్ట్‌తో పాటు రేణుకాజీ డ్యామ్ ప్రాజెక్టుకు భూమిపూజ చేశారు. అనంతరం మండిలో జరిగిన ర్యాలీలో ప్రసంగిస్తూ, జలవిద్యుత్ ప్రాజెక్టులు వాతావరణ అనుకూల నవ భారతదేశంలో భాగమని, పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ఉన్నాయని అన్నారు. అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పర్యావరణ పరిరక్షణకు దేశం చేస్తున్న కృషికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందని మోడీ అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌కు పూర్తి రాష్ట్ర అవతరణ స్వర్ణోత్సవ సంవత్సరం వేడుకలు ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధాని మోడీ తన ప్రసంగాన్ని పహారీ భాషలో ప్రారంభించి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నా జీవితానికి దిశానిర్దేశం (మిగతా 3లో..)



## విద్యుత్ ఛార్జీల పెంపునకు ప్రతిపాదన

హైదరాబాద్: తెలంగాణలో త్వరలోనే విద్యుత్ ఛార్జీలు పెరగనున్నాయి. ఈ మేరకు ఛార్జీల పెంపుపై డిస్కమ్‌లు ఈఆర్‌సీకి ప్రతిపాదనలు పంపాయి. ఏఆర్ఆర్, టారిఫ్ ప్రాతిపదికన ప్రతిపాదనలు సమర్పించాయి. గృహ వినియోగదారులకు యూనిట్‌కు 50 పైసలు పెంచేందుకు అనుమతి ఇవ్వాలని కోరాయి. శ్లాబుల వారీగా పెంపు వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని అధికారులు తెలిపారు. హెచ్‌టీ వినియోగదారులకు యూనిట్‌కు రూపాయి పెంపునకు ప్రతిపాదించాయి.

# కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు బ్రిడ్జిపై టిప్పర్ బీభత్సం



హైదరాబాద్ :కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు బ్రిడ్జిపై ఓ టిప్పర్ బీభత్సం సృష్టించింది. జేఎన్ టీయూ వైపు నుండి వచ్చిన టిప్పర్ ఒక్కసారిగా దూసుకొచ్చింది. ఈ ఘటనలో రెండు కార్లు ధ్వంసం అయ్యాయి. ఎవరికి ఎలాంటి ప్రాణ హాని జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బ్రిడ్జిపై రాంగ్ రూట్ లోకివచ్చి అడ్డంగా టిప్పర్ పడిపోవడంతో అక్కడ భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేసే పనిలో పడ్డారు. అయితే టిప్పర్ ఇంజిన్ లో సాంకేతిక లోపం వల్లే.. ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

# 30 వరకు శబరిమల అయ్యప్ప దర్శనాలు రద్దు




పతనంతిట్ట: శబరిమల అయ్యప్ప స్వామి మండల పూజా మహోత్సవం ముగిసింది. పంబా నది మార్గంలో ఉన్న పార్థసారథి ఆలయం నుంచి థన్కాంకి ఊరేగింపు నిర్వహించారు. కొవిడ్ నిబంధనల మధ్య రాత్రి మండల పూజ కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి. ఆ తర్వాత అర్చకులు సన్నిధానం తలుపులు మూసివేశారు. వచ్చే నెల 14న మకర సంక్రాంతి సందర్భంగా నిర్వహించనున్న మకరవిళక్కు, అదే నెల 18న నిర్వహించనున్న మహా పుడిపూజ కోసం డిసెంబర్ 30 నుంచి అయ్యప్ప ఆలయ తలుపులు తిరిగి తెరుచుకోనున్నాయి.

# షెడ్యూల్ ప్రకారమే ఐదు రాష్ట్రాల ఎన్నికలు?




ఢిల్లీ : దేశంలో ఒమిక్రాన్ కలకలం సృష్టిస్తోంది. వైరస్ కట్టడికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నా రోజురోజుకూ కేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా త్వరలో జరగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల నిర్వాహణపై అనుమానాలు నెలకొన్నాయి. అలహాబాద్ హైకోర్టు సైతం ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఒకట్రెండు నెలలు వాయిదా వేయాలని ఎలక్షన్ కమిషన్?కు సూచించింది. ఈ క్రమంలో ఎలక్షన్ కమిషన్.. కేంద్ర ఆరోగ్య శాఖ అధికారులతో పరిస్థితిని సమీక్షించింది. ఐదు రాష్ట్రాల్లో నమోదవుతున్న కరోనా కేసులు, వ్యాక్సినేషన్ గురించి వివరాలు తెలుసుకుంది. వాటిని పరిశీలించిన అనంతరం షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని ఈసీ నిర్ణయించినట్లు సమాచారం. ఆరోగ్య శాఖ నివేదిక ప్రకారం ఉత్తరాఖండ్, గోవాల్లో అర్హులైన 100శాతం జనాభా తొలి డోసు వ్యాక్సిన్ తీసుకున్నారు. యూపీలో 85శాతం మందికి ఫస్ట్ డోసు ఇవ్వగా.. మణిపూర్, పంజాబ్ లో టీకా తీసుకున్నవారి సంఖ్య 80శాతం కన్నా తక్కువగా ఉంది. ఈ క్రమంలో ఈసీ వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్రానికి సూచించింది. (మిగతా 3లో..)

PAY BACK TO SOCIETY — SNEHA CLUB | SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com



## సర్వేక్షణ్ పై ప్రజాభిప్రాయ సేకరణ

**జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 27, ప్రజాపాలన: గ్రామీణ పారిశుద్ధ్య సర్వే - 2021 స్వచ్ఛ సర్వేక్షణ్ (గ్రామీణ) లో భాగంగా జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంను మరింత ముందుకు తీసుకువెళ్లాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో ఎ.పి.ఎం.లు, డి.పి.ఎం.లు, ఎ.పి.డి.లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ మహిళా సంఘాలు, సి.ఓ.లు, వి.ఓ.ఏ.ల ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని వేగవంతంగా నిర్వహించాలని, జిల్లాలోని 394 గ్రామాలు ఓ.డి.ఎఫ్.టి.కి సమీపంలో ఉండటంతో మంచిర్యాల జిల్లా ముందుందని తెలిపారు. ఐ.పి.ఎన్.ఓ.ఎన్. (ఎన్.ఎన్.జి.-2021) స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ బృంద సభ్యులు 8 మంది సర్వేకు వస్తున్నారని, జిల్లాలో 4 రోజుల పాటు పర్యటించి గ్రామీణ పారిశుద్ధ్యం, గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, మురుగుకాలువలు, డంపింగ్ యార్డులు, మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు తదితరాలను పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది బృంద సభ్యులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.బి.ఎం.(జి.), ఐ.ఈ.సి./హెచ్. ఆర్.డి. కో-ఆర్డినేటర్ రాజేందర్, ఎం.ఐ.ఎన్. కో-ఆర్డినేటర్ మల్లేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నాల్గొన్నారు.

## కల్తీ కల్లు తయారు చేస్తున్న స్థావరం పై టాస్క్‌ఫోర్స్, తాండూర్ పోలీస్‌ల దాడి



బెల్లంపల్లి: డిసెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి: కల్తీ కల్లు తయారు చేస్తున్నారని అందిన ముందస్తు సమాచారం మేరకు తాండూరు మండల కేంద్రంలో ని కల్తీ కల్లు తయారు చేస్తున్న స్థావరం పై టాస్క్ ఫోర్స్ , తాండూర్ పోలీస్ లు ఆకస్మికంగా దాడి చేసి కల్తీకల్లు తయారు చేస్తున్న దాసరి మనోహర్ గౌడ్ ను పట్టుకోని కల్తీకల్లు కు ఉపయోగించే ముడి సామాగ్రిని స్వాధీనపరచు కొన్న ట్లు టాస్క్ ఫోర్స్ సి ఐ మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రజల ప్రాణాలకి హాని కలిగించే కల్తీ కల్లును తయారు చేస్తున్న స్థావరం పైన దాడి చేయగా కల్తీ కల్లు తయారు చేస్తున్న చింతల వాడకు చెందిన దాసరి మనోహర్ గౌడ్,ను అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరు నిందితులు ప్రసాద్ గౌడ్, వినోద్ గౌడ్,లు పరారీలో ఉన్నారని , ఆ స్థావరం నుండి 200 లీటర్ల కల్తీ కల్లు గల ప్లాస్టిక్ బారెల్ ను, 100 లీటర్ల కల్తీ కల్లు గల మరో డ్రమ్మును, 170 సీసాలలో గల 410 లీటర్ల కల్తీ కల్లును, దాని తయారికి కావలిసిన ముడి సామగ్రి, అమ్మోనియా 3కేజీలు, వైట్ కలర్ 2 డబ్బాలు, నిమ్మ ఉప్పు 2కీలోలు, బేకింగ్ సోడా 2 కీలోలు, బ్లీచింగ్ పౌడర్ 3 కిలోలు,మినప పిండి 1 కిలో ని స్వాధీన పరచుకోవడం జరిగిందని,నిందితులను మరియు స్వాధీనపరుచుకున్న వస్తువులను తదుపరి విచారణ నిమిత్తం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీస్ వారికి అప్పగించడం జరిగిందని ఆయన తెలిపారు. . ఈ కల్తీ కల్లు తయారీలో ప్రజల ప్రాణాలకి హాని కలిగించే అమ్మోనియా, క్లోరోఫాం, బ్లీచింగ్ పౌడర్, చాక్రిన్ మొదలైన వాటిని ముడి సామగ్రిగా ఉపయోగిస్తూ కల్తీ కల్లు తయారు చేసి దీనిని ప్రజలకి అమ్ముతూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతూ, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఇలాంటి కల్తీ వ్యాపారం చేసే వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని , ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడ జరిగిన వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని, వారిపైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ప్రజలు కూడా ఇలాంటి కల్తీ కల్లు మొదలైన వాటి విషయాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ దాడిలో రామగుండము టాస్క్ ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న , తాండూర్ ఎస్ఐ కిరణ్, మరియు ప్రొహిబిషన్ %ఁ% ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ నిర్మల పాటిల్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంపత్ కుమార్, భాస్కర్ గౌడ్ లు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

## ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని రంగా రెడ్డి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు యాలాల మండలం లో సోమవారం లావణ్య అనే సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా 60 వేల ఆర్థిక సాయం చెక్కును అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు అనారోగ్యంతో బాధపడుతున్న వారు సీఎంఆర్ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కాళ్ల మండలం టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తం మండల నాయకులు సూత్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన మధిర ఆర్ సి ఇంచార్జ్ .. పసుపులేటి నాగేంద్ర శ్రీను కు సన్మానం



ఎర్రుపాలెం డిసెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి:మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో ప్రజా పాలన మరియు స్నేహ గ్రూప్ మధిర ఆర్ సి ఇంచార్జి పసుపులేటి నాగేంద్ర శ్రీనుకు బనిగండ్లపాడు గ్రామపంచాయతీ నందు మండల ప్రజా ప్రతినిధుల సమక్షంలో చిరు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంపిపి దేవరకొండ శిరీష, జడ్పిటిసి శీలం కవిత, గ్రామ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి, మహిళా మండలి అధ్యక్షురాలు ఉమామహేశ్వరి, వైద్యాధికారి రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిజంగా పుల్లారెడ్డి మాట్లాడుతూ జర్నలిజం అంటే ప్రజలకు వార్తలు అందించటమే, అని ప్రతి ఒక జర్నలిస్టు న్యాయం కోసం పోరాడాలని ఆయన పేర్కొన్నారు. ప్రజా పాలన మరియు స్నేహ గ్రూప్ 21 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో హైదరాబాద్ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం లో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ లో భాగంగా సీనియర్ జర్నలిస్టులకు సన్మానం చేయడం జరిగింది. దీనిలో భాగంగా మధిర కు చెందిన పసుపులేటి నాగేంద్ర శీనుకు ఈ అరుదైన సన్మానం లభించింది. దీనిలో భాగంగా ఎర్రుపాలెం మండల విలేకరులు రత్నకిషోర్, రాజా వరపు శ్రీను మరియు ఎన్నం పిచ్చిరెడ్డి, పట్టాభి సీతారామరెడ్డి, సొసైటీ డైరెక్టర్ రామిరెడ్డి, దేవరకొండ చిరంజీవి, ఎం వెంకటేశ్వర్లు, నూతక్కి నాని తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి లో ప్రధమ చికిత్స శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**బెల్లంపల్లి జీఓఎంకు విజ్ఞాపన పత్రాన్ని అందజేసిన ఐఎన్టియుసి నాయకులు**



బెల్లంపల్లి, డిసెంబర్ 27 , ప్రజా పాలన ప్రతినిధి: సింగరేణి లో పనిచేస్తున్న టెక్నీషియన్లకు, సూపర్వైజర్లకు వివిధ రకాల ఉద్యోగస్తులకు ప్రధమ చికిత్స లో శిక్షణ ఇచ్చేందుకు బెల్లంపల్లి, మందమర్రి ల్లోని ఎస్ ఎం టి సి ల్లో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని సోమవారం బెల్లంపల్లి జి ఎం సంజీవరెడ్డికి ఇచ్చిన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు.ప్రస్తుతం రామగుండం ఏరియా లోని ఆర్ జి టు లో ఏర్పాటుచేసిన శిక్షణ కేంద్రానికి వెళ్లి రావడం ఎంతో ఇబ్బంది కరంగా ఉందని కావున ప్రధమ చికిత్స కేంద్రం బెల్లంపల్లి, మందమర్రి లలో ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు మాధవ కృష్ణ, సంజీవరెడ్డి, నయీమ్, బోడ తిరుపతి, పార్వతి సత్తయ్య, కాళేశ్వర రావు, అడిగొప్పల స్వామి, పాల్గొన్నారు.

## సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో రక్త దాన శిభిరం పోస్టర్ విడుదల



కాగజ్ నగర్, డిసెంబర్27 , ప్రజా పాలన ప్రతి నిధి : కాగజ్ నగర్ పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో కాగజ్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్ల చేతుల మీదుగా పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమ నిర్వాహకులు సమతా సైనిక్ దళ్ కొమురంభీం జిల్లా ఇంచార్జి డోంగ్రి సునీల్ మరియు కోరియో గ్రఫర్ డోంగ్రే సంతోష్ మరియు కాగజ్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్ విజయ్ యాదవ్, ఎలేష్, జై చందర్, ఎం ఏ వసీం, మదన్, లలిత్, మహబూబ్, శివప్రసాద్ ,వనమాల రాము, సునీల్ పాల్గొన్నారు. జనవరి 3 న మహాత్మా జ్యోతి బా పూలే అర్ధాంగి భారత దేశ తొలి మహిళ ప్రధాన ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రి బాయి పులె జయంతి సందర్భంగా విజేత పిల్లల హాస్పిటల్ కాగజ్ నగర్ లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం గర్వకారణం అని కాగజ్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్ అన్నారు. రక్తదానం శిబిరం ను విజయవంతం చేయడం అందరి బాధ్యత కావున రక్త దానం చేసే రక్త దాతలు తమ సామాజిక బాధ్యత గా భావించి అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమును విజయవంతం చేయాల్సిందిగా తెలిపారు. పోస్టర్ విడుదల అనంతరం మాట్లాడుతూ రక్త దానం చేయండి -ప్రాణాదాతలు కండి , మీరు చేసే రక్త దానం ఒకరి నిండు ప్రాణాలను కాపాడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ మున్సిపాల్ కౌన్సిలర్ పాల్గొన్నారు.

## దహేగాం మండల తహశీల్దార్ కు పాల్వాయి అభిమానులు వినతి పత్రం అందజేత



కాగజ్ నగర్, డిసెంబర్ 27, ప్రజా పాలన, ప్రతినిధి : కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం లోని గిరవెల్లి, చిన్నరస్పల్లి గ్రామ శివారులోని 387/187 సర్వే నంబర్ లో గల ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న నిర్మాణాలను వెంటనే ఆపాలని, అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ ఈ రోజు దహేగాం మండల పాల్వాయి అభిమానుల ఆధ్వర్యంలో స్థానిక దహేగాం ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసే కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది. దీనిని పాల్వాయి అభిమానులు తీవ్రంగా ఖండిస్తూ, సబంధిత ప్రభుత్వ భూమిని, అక్రమ ప్లాట్లను వెంటనే స్వాధీనం చేసుకుని ఇలాంటి భూ అక్రమాలు చేసిన అధికార పార్టీ నాయకులపై చర్యలు తీసుకుని అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కోండ్ర తిరుపతి గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ రాపర్తి ధనుంజయ్, డైరెక్టర్ షాకీర్, పోగుల రమేష్, దంద్రే శంకర్, రోషన్, తేలిగే రవీందర్, షరీఫ్, రామ్ చందర్, చప్పిడి సంజీవ్, దుబ్బుల దిలీప్, దుర్గం కేదార్, దంద్రే రాజు, మారం శ్రీకాంత్, శేగం రాకేష్, జునగరి లక్ష్మణ్, బుజాడి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అన్న చేతిలో తమ్ముని హత్య



కాగజ్ నగర్ డిసెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి : కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని నవగం బస్తీ లో దారుణం చోటుచేసుకుంది. సొంత తమ్ముడినే అన్నా హతమార్చిన సంఘటన కాలనీవాసులకు దిగ్భ్రాంతికి గురి చేసింది. గట్ల రాజు గట్ల వెంకటేష్ ఇద్దరు అన్నదమ్ములు గత కొంత కాలంగా వీరిద్దరికీ పెళ్లి విషయంలో తగాదాలు జరుగుతుండేవి ఈ నేపథ్యంలో గోదావరిఖనిలో పని చేసుకుంటున్నా తమ్ముడు ఆదివారం అమ్మతో అన్నతో పెళ్లి విషయమై గొడవ పడ్డాడు. అన్న రాజు మంచం కోడుతో తమ్ముని తలపై బలంగా కొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడని కాలనీవాసులు తెలిపారు. సంఘటన స్థలానికి కాగజ్ నగర్ టౌన్ సీఐ రవీందర్ ఎస్.ఐ వెంకటేష్ చేరి కేసు నమోదు చేసి దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఇల్లూరు లో నిర్మాణం ఏటి బ్రిడ్జి క్ అభివృద్ధి పనులను పరిశీలించిన సీఎల్పీ నేత భట్టి



మధిర డిసెంబ27 ప్రజా పాలన ప్రతినిధిమధిర మండలం ఇల్లూరులో నిర్మాణంలో ఉన్నటువంటి ఏటి బ్రిడ్జి పనులను సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని నిర్వాహకులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు వేణువంశీ వేమిరెడ్డినివాసరెడ్డి కర్ణాటక రామారావు సంగయ్య చంటి పాల్గొన్నారు

## కస్టమర్ సర్వీస్ పాయింట్ ప్రారంభం....




ఎర్రుపాలెం డిసెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో సోమవారం యూనియన్ బ్యాంక్ మేనేజర్ జి అశోక్ ఆధ్వర్యంలో కస్టమర్ సర్వీస్ పాయింట్ ను ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బ్యాంక్ మేనేజర్ అశోక్ మాట్లాడుతూ కస్టమర్ సర్వీస్ పాయింట్ ద్వారా బ్యాంకులో రద్దీని తగ్గించవచ్చు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బొగ్గుల లక్ష్మి, బూసిపల్లి వెంకటరెడ్డి, ఎంపీటీసీలు డోమందుల సామేలు, శీలం జయలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు వెన్నపూస కృష్ణారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నూతన కార్యవర్గం ఎన్నిక




జన్నారం రూరల్, డిసెంబర్ 27 , ప్రజాపాలన:తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి బాదంపెల్లి నూతన కార్యవర్గాన్ని సోమవారం మండల ఉపాధ్యాక్షులు కాశెట్టి తిరుపతి అద్వార్యంలో ఎన్ను కున్నారు. ఈ కార్యవర్గంలో అధ్యక్షులు దోమకొండ గంగాధర్, ఉపాధ్యాక్షులు దావుల సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పు మల్లేష్, ప్రధాన కార్యదర్శి పెంతాల రాజు, కార్యదర్శి బెడద వెంకటేష్, ప్రచార కార్యదర్శులు పోలిశెట్టి వెంకటేష్, అసిస్టెంట్ అకౌంటింగ్ తాటికొండ వెంకటరమణ, స్పీకర్ రెవెల్లి శ్రీను అడ్మిన్ కుంబాల శేకర్ సలహాదారులు పులిసేట్టి శంకరయ్య, దుమాల పోషన్న లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు పాటించకుంటే చర్యలు: బెల్లంపల్లి ఏసిపి ఎడ్ల మహేష్




బెల్లంపల్లి, డిసెంబర్ 27 , ప్రజా పాలన ప్రతినిధి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కొవిడ్ 19 నిబంధనలు పాటిస్తూ నూతన సంవత్సర ఉత్సవాలు జరుపుకోవాలని లేదంటే చర్యలు తప్పవని బెల్లంపల్లి ఏసీపి ఎడ్ల మహేష్ అన్నారు. సోమవారం నాడు స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు, ప్రజలందరూ మాస్క్ దరిస్తూ, బౌతిక దూరం పాటిస్తూ, ఎవరి ఇళ్లలో వారే బయటికి వెళ్లకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి న వారిపై తీసుకో నున్నట్లు పేర్కొన్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు 28 అర్ధరాత్రి నుండే పోలీస్ నిబంధనలు అమలులోకి వస్తాయని డ్రంక్ అండ్ డ్రైవ్, చేసిన అర్ధరాత్రి దాటిన తర్వాత రోడ్లమీద కనిపించిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా డీజే లకు అనుమతి లేదని డీజేలను పెట్టుకున్న వారి మీద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఎడ్ల మహేష్ తో పాటు ఒకటవ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ముస్కే రాజు, రూరల్ సిఐ కే, జగదీష్,లు పాల్గొన్నారు.

# పేరుకే జగనన్న శుద్ధజలం... చుక్క నీరు రావడం లేదు

## ఆగస్టీన్ మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే జగన్మోహన్ రావు



నందిగామ డిసెంబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి:విశ్రాంత కానిస్టేబుల్ అగస్టీన్ (93) అనేక పోలీస్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి సోమవారం అయన స్వగృహంలో మరణించారు.అయన మృతికి స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు సంతాపాన్ని ప్రకటించారు ఆయనతోపాటు విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు పెసరమెల్లి.శేఖరరావు,విశ్రాంత విద్యాశాఖ అధికారి కె జెడ్ ఎస్ కుమార్ పిల్లి జయ రాజు తదితరులు ఆయనకు నివాళి ఘటించారు

## పారిశుధ్య కార్మికులకు ప్లాస్టిక్ డస్ట్ బిన్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే "మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ డిసెంబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి: జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా పచ్చదనం పరిశుభ్రత అనే కార్యక్రమంలో భాగంగా పట్టణాన్ని శుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో చెత్త సేకరణకు ప్రవేశపెట్టిన మూడు రకాల చెత్త డబ్బాలనుఎమ్మెల్యే సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య విధానంలో నూతన ఒరవడికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ,అందులో భాగంగానే జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం పేరుతో నూతన పారిశుద్ధ్య విధానంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వారికి మూడు రకాల చెత్త డబ్బాలను అందించడం జరుగుతుందన్నారు.చెత్తను ప్రజలు ఇష్టారీతిగా పడేయకుండా వారికి అందించిన 3 డబ్బాల్లో తడి, పొడి ,ప్రమాదకర చెత్త వేరువేరుగా వేయాలని ,వాటిని మునిసిపల్ చెత్త రిక్షాలు వచ్చినపుడు అందజేసి ,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని రోగాలబారిన పడకుండా ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ ,కమిషనర్ ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ,శానిటరీ ఇన్స్పెక్టర్ ,వైస్ చైర్మన్ లు ,కౌన్సిల్ మరియు కోఆప్షన్ సభ్యులు ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ డీఎంహెచ్ ఓ టి. జయసింహ



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)యడ్లపాడు మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం గుంటూరు జిల్లా అడిషనల్ డిఎంహెచ్ఓ జయ సింహ ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా కోవిడ్19 నిర్మూలనకు మండలం పరిధిలో కోవిడ్ టీకాలు ఎంత శాతం లక్ష్యాన్ని పూర్తి చేసిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మండల పరిధిలో 92 శాతం టీకాలు లక్ష్యం పూర్తి చేశామని మిగిలిన ఎనిమిది శాతాన్ని ఈ నెల చివరి నాటికి పూర్తి చేయనున్నట్లు వైద్యాధికారి డాక్టర్ ఎస్ హెచ్ శ్యామ్ సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ కే శ్రీనివాసరావు, వి. రాజశేఖర్ ఫార్మసిస్ట్ షేక్.అబ్దుల్ నబీ తదితరులు ఉన్నారు.

## రేషన్ డీలర్ల హక్కులు కాపాడాలి



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 27:గన్నవరం మండల తహాశీల్దారు మరియు నోడల్ ఆఫీసరు వారి దివ్య సముఖమునకు గన్నవరం ఉంగుటూరు బాపులపాడు మండలాల రేషన్ షాపు డీలర్స్ వ్రాసి సమర్పించుచున్న అర్జీ విన్నపములు విషయము జాతీయ ఆహార భద్రతా చట్టం యన్ పి ఎస్ ఏ 2013 ప్రకారము డీలర్స్కు చెందవలసిన ప్రయోజనాలు కల్పించుట రేషన్ డీలర్స్ హక్కులు కాపాడుట గురించి , ప్రజా పంపిణీ వ్యవస్థ పై ఆధారపడి కొన్ని సంవత్సరములుగా రాష్ట్రములో 29,000 పైబడి రేషన్ డీలర్స్ జీవనము సాగించుచున్నారు . రేషన్ డీలర్స్కు బియ్యం , సరుకులు అమ్మితే వచ్చే కమీషన్ తో పాటు గోనెసంచులు కూడా రేషన్ డీలర్స్కే చెందవలయునని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నవి . సదరు ఉత్తర్వులు సవరించి జి.ఓ నెం . 10 సెక్షన్ 12 ( 7 ) జారీ చేసి ఏ విధమైన పరిహారము ఇవ్వకుండా గోనె సంచులు తిరిగి తీసుకునే విధానాన్ని రద్దు చేసిన పాత విధానంలో గోనె సంచుల ఆదాయము రేషన్ డీలర్స్కే అప్పగించాలి . గోనే సంచులపై వచ్చే ఆదాయముతో రేషన్ షాపు అద్దె , హెల్పర్ , కరెంటు బిల్లులు వంటి నిర్వహణ జరుగుచున్నది.జాతీయ ఆహార భద్రతా చట్టం 2013 ప్రకారము రేషన్ కార్డుదారునికి బియ్యం సరుకులు పంపిణీ చేయవలసిన బాధ్యత రేషన్ డీలర్స్కు అప్పగిస్తూ కేంద్ర ప్రభుత్వము ఆదేశములు ఉన్నవి అని రేషన్ డీలర్లు వివరించారు

## విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు స్పందించాలి






చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి) పట్టణంలోని పండరీపురం లో గల భారతరత్న ఇందిరా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నిరూపయోగంగా జగనన్న శుద్ధజలం పథకం మనబడి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ఈ పథకాన్ని ప్రారంభించారు. 2020లో మనబడి నాడు నేడు ఫేజ్-1 క్రింద భారతరత్న ఇందిరా గాంధీ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో ఎంతో అట్టహాసంగా ప్రారంభించారు. ఇంతవరకు దానిని పట్టించుకున్న దాఖలాలు లేవు, ఆ పాఠశాలలో చదువుతున్న సుమారు 900 మంది విద్యార్థిని, విద్యార్థులు మంచి నీరు లేకపోవడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పాఠశాలల అభివృద్ధికి మనబడి నాడు-నేడు లో భాగంగా జగనన్న శుద్ధజలం అనే పథకం ద్వారా విద్యార్థులు మంచి నీరు త్రాగడానికి ప్రవేశ పెడితే ఇంతవరకు ఆ పాఠశాలలో ఉన్నటువంటి ఉపాధ్యాయులు దీని పైనా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం చాలా దారుణంగా ఉంది. మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా మున్సిపల్ కార్యాలయంలో తళుక్కున మెరుస్తారు. కనీసం విద్యార్థులకు మంచి నీటి సమస్య ఉంటే అధికారుల దృష్టికి ఎందుకు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదని ఆ పాఠశాలలో చదువుతున్న పలువురు విద్యార్థులు వాపోతున్నారు. కనీసం ఈ చిన్నపాటి సమస్యను తీర్చకపోవడంతో ఆ పాఠశాలలో చదివే విద్యార్థులు పాఠశాల ఆవరణం బయట ఉన్నటువంటి మినరల్ వాటర్ ప్లాంట్ కి వెళ్లి డబ్బులు ఇచ్చి కోనుక్కోవలసిన దుస్థితి ఏర్పడిందని ఆ పాఠశాలకు వచ్చే విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వాటర్ ప్యూరిఫైయర్ నిరుపయోగంగా ఉందని, ఇది చాలా రోజులనుంచి ఉన్నప్పటికీ ఇటు ఉపాధ్యాయులు అధికారులు స్పందించకపోవడం పట్ల పలు విమర్శలకు తావిస్తోంది. సంబంధిత అధికారులు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఈ మంచినీటి సమస్యపై అధికారులు స్పందించలని పలువురు విద్యార్థులు అధికారులను కోరుతున్నారు.

## కారంపూడి వాసవి సేవాదళ్ మహిళా విభాగ్ నూతన కమిటీ



కారంపూడి...డిసెంబర్27....ప్రజాపాలన... ప్రతినిధి: పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం నందు జిల్లా సేవాదళ్ జిల్లా కమిటీ అధ్యక్షులు భవరిశెట్టి రామారావు, ప్రధాన కార్యదర్శి గుండా వెంకట ఉమామహేశ్వరరావు, కోశాధికారి కొత్తమాసు రామ్మోహన్రావు ఆధ్వర్యంలో కారంపూడి మండల మహిళా విభాగ్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది కారంపూడి మండల వాసవి సేవాదళ్ మహిళ విభాగ్ అధ్యక్షులు గుండా



నాగమల్లేశ్వరి ప్రధాన కార్యదర్శిగా చిన్ని లక్ష్మి కోశాధికారిగా మాడిశెట్టి పుష్పలత గౌరవాధ్యక్షురాలుగా ఆతుకూరి సరస్వతి ఉపాధ్యక్షులుగా సూరే స్వాతి, ఇమ్మడిశెట్టి కోమలి భవరిశెట్టి సీతా మహాలక్ష్మి, జాయింట్ సెక్రటరీలు గా చిన్ని అనంతలక్ష్మి, గుండా ప్రసన్న, పోలూరి రాజ్యలక్ష్మి, చింత రాజ రాజేశ్వరి, గుండా రమాదేవి, కొత్తమాసు పద్మావతి, గుండా రాధ. గౌరవ సలహాదారులుగా ఆత్మకూరి ఆదిలక్ష్మి, భవనారి అనంత, సముద్రాల పద్మ, ఏ చూరి విజయలక్ష్మి కరాలపాటి లీలావతి చితిరాల కళ్యాణి సన్నిధి ఉష లలిత ,సురే రజిని, జక్క శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఏ1 కన్వెన్షన్ ప్రారంభోత్సవం..



నరసరావుపేట. ప్రజాపాలన :నరసరావుపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన ఏ1 కన్వెన్షన్ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రారంభోత్సవ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెలి రామకృష్ణారెడ్డి , వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన గౌరవ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఏ1 కన్వెన్షన్ చాలా బాగుందని, ఆధునిక వసతులతో కల్యాణ మండపం నిర్మాణం జరిగిందని, సువిశాలమైన కల్యాణ వేదికతో పాటు డైనింగ్ హాల్ ను అందుబాటులోకి తెచ్చిన ఏ1 కన్వెన్షన్ వారికి అభినందలు తెలిపారు. ఏ1 కన్వెన్షన్ అభివృద్ధి పథంలో సాగాలని ఆకాంక్షించారు.

## గాదే విజయ మృతికి నివాళులర్పించిన మాజీ మంత్రి పత్తిపాటి



చిలకలూరిపేట :(ప్రజాపాలన ప్రతినిధి)నాదెండ్ల మండలం, తూబాడు గ్రామంలోని గాదే విజయ మృతి చెందినారు. వారింటికి వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ,ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ చిలకలూరిపేట మండలం అధ్యక్షులు జువ్వాజి మదన్ మోహన్ ,గుర్రం నాగ పూర్ణచంద్రరావు,జరీనా సుల్తాన ,అమర రమాదేవి ,పోపూరి లక్ష్మీ ,రాయి పద్మ ,వనిత భాయ్ , దగ్గుమల్లి వెంకటేశ్వర్లు, కటకం జ్ఞాన్ రెడ్డి పలువురు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రకారమే ఐదు రాష్ట్రాల ఎన్నికలు?

(మొదటి పేజీ తరువాయి)


మరోవైపు ఎన్నికల సంసిద్ధతను సమీక్షించేందుకు ఎన్నికల కమిషన్ మంగళవారం యూపీలో పర్యటించనుంది. వచ్చే ఏడాది ప్రారంభంలో ఉత్తర్ ప్రదేశ్, పంజాబ్, గోవా, ఉత్తరాఖండ్, మణిపూర్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. గోవా అసెంబ్లీ కాలపరిమితి మార్చి 15తో ముగియనుండగా, మణిపూర్ మార్చి 19, ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ గడువు మే 14తో పూర్తికానుంది.

## జలవిద్యుత్ ప్రాజెక్టుకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

చేయడంలో హిమాచల్ భూమి ముఖ్యమైన పాత్ర పోషించిందని ప్రధాని అన్నారు.హిమాచల్ ప్రదేశ్‌కు పూర్తి రాష్ట్ర అవతరణ స్వర్ణోత్సవ సంవత్సరం వేడుకలు ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రధాని మోడీ తన ప్రసంగాన్ని పహారీ భాషలో ప్రారంభించి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నా జీవితానికి దిశానిర్దేశం చేయడంలో హిమాచల్ భూమి ముఖ్యమైన పాత్ర పోషించిందని ప్రధాని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ హెలికాప్టర్ ద్వారా కంగనిధర్ హెలిప్యాడ్‌లో దిగారు. ప్రధాని మోడీ రాగానే చిన్న కాశీ సంగీత వాయిద్యాలతో ప్రతిధ్వనించింది. ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ స్వాగతం పలికారు. ప్రధాని నరేంద్ర మోదీ హెలికాప్టర్ ద్వారా కంగనిధర్ హెలిప్యాడ్‌లో దిగారు. ప్రధాని మోడీ రాగానే చిన్న కాశీ సంగీత వాయిద్యాలతో ప్రతిధ్వనించింది. ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ స్వాగతం పలికారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మద్దెల



హైదరాబాద్: తమకు అత్యంత సన్నిహితులైనతెలంగాణ ప్రజారోగ్య డైరెక్టర్ శ్రీ గడల శ్రీనివాసరావు మరియు శ్రీమతి గడల గాయత్రీ స్వరూపల ఏకైక గారాల పుత్రికచి ల సౌ గడల సిద్ధి ఆకాంక్ష మరియు చి.మైలవరపు మానేశ్ ల వివాహం ఇటీవల హైదరాబాద్ కొంపల్లి లోనిసిద్ ఫంక్షన్ హాల్ లో ఎంతో ఆడంబరంగా జరుగగా ప్రత్యేక ఆహ్వానంపై భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మద్దెల శివ కుమార్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నెకంటి సంజీవ రాజు జిల్లా జనరల్ సెక్రెటరీ మంద హనుమంతు తదితరులు హాజరైనూతన వధూవరులను ఆశీర్వదించారుఆరోగ్యం ఆనందం ఐశ్వర్యం వారికి ఆభరణాలుగా ఉండి విలసిల్లాలని ఆకాంక్షి%శీ%చారుఅంతేకాకుండా ఈ వివాహానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ గారిని కూడా ఈ బృందం కలిసివారి కార్యదక్షతను మంచి పరిపాలన ను అభినందించారు

## తెలంగాణలో విజృంభిస్తున్న ఒమిక్రాన్ కేసులు..

(మొదటి పేజీ తరువాయి)

మహారాష్ట్రలో 141 కేసులు ఉన్నాయి. ఇదిలాఉంటే.. కోవిడ్ సెకండ్ వేవ్ అనంతరం.. ఇటీవల కేసుల సంఖ్య భారీగా తగ్గిన విషయం తెలిసిందే. రోజూ 10వేలకు తక్కువగా కేసులు నమోదవుతున్నా.. పెరుగుతున్న ఒమిక్రాన్ కేసులు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి.


మాస్టర్ కీ TV
(అంబేద్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

## సంపాదకీయం

మంగళవారం 28, డిసెంబరు 2021

## ఎర్త్ టూ మార్స్.. వయా మూన్!

చంద్రుడిపై ఓ వెయ్యి గజాలు కొని పెట్టేస్తే బెటరేమో! అలాగే అమ్మాయి పేరు మీద అంగారకుడిపై ఓ ఎకరం కొని పెడితే పెళ్లి టైమ్‌కి పరుగులు ఉండవు మరి!! ఇక భూమ్మీద ఉన్న తల్లిదండ్రులు ఇలాంటి కబుర్లు చెప్పుకోవలసిన సమయం దగ్గర్లోనే ఉందంటున్నారు. ఎందుకంటే.. భూమ్మీద కొన్నేళ్లుపోతే నిలబడ్డానికే చోటు ఉండదు. ఈ వెధవ కాలుష్యం... గొడవలూ ఎవడు పడతాడు. శుభ్రంగా మరో గ్రహంపై సెటిలైపోతే విశ్రాంత జీవితం ప్రశాంతంగా ఉంటుందని లెక్కలు వేసుకునే కాలం వచ్చేస్తోంది. అంగారక అలియాస్ అరుణ గ్రహం లేదంటే ఇంగ్లిష్‌లో మార్స్! పేర్లేవైతేనేం...అక్కడో పెద్ద మంచుగడ్డ సైంటిస్టులకు నిద్రలేకుండా చేస్తోంది. ఆ మంచు నిధిని చూసినప్పటి నుంచి ఖగోళశాస్త్ర వేత్తలు సంతోషంతో ఎగిరి గంతేస్తున్నారు. పొరుగూరి కెళ్లినంత తేలిగ్గా మార్స్ వెళ్లిపోదాం సామాను సర్దుకుని రెడీగా ఉండండంటున్నారు. ఎందుకంటే అంతరిక్షంలో మనిషి మకాం వేయడం ఖాయమనే అంటున్నారు ఖగోళ శాస్త్రజ్ఞులు. మరీ ముఖ్యంగా మనిషి జీవించడానికి చంద్రుడితో పాటు.. అంగారకుడిపైనా అవకాశాలున్నాయని పరిశోధకులు టెలిస్కోప్ గుద్ది మరీ చెబుతున్నారు. భూమ్మీద ఉన్న మావయ్యని.. చందమామపై ఉన్న అత్తయ్య దగ్గరకు తీసుకెళ్లి.. అక్కడి నుంచి అందరూ కలిసి... అంగారకుడిపై వినోదయాత్రకు బయలు దేరదాం అని ఇప్పుడెవరైనా అంటే పిచ్చి పట్టిందేమో అని భయం భయంగా చూస్తారేమోకానీ.. మరో యాభై ఏళ్ల తర్వాత అది అత్యంత సహజమైన పరిణామమవుతుందని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ అంటోంది. ఆ మధ్య చంద్రుడిపైనా, అంగారకుడిపైనా కూడా నీటి జాడలు కచ్చితంగా ఉన్నాయని తేలడం తోనే అక్కడ మనిషి జీవించడానికి అనువైన వాతావరణం ఉంటుందని ఖగోళ శాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. ముందుగా చంద్రుడిపై గ్రామాలు కట్టేస్తారట. ఆ గ్రామాల్లో చక్కటి ఇళ్లు నిర్మించేసి భూమి నుంచి వలస వచ్చేవారి కోసం సిద్ధంగా ఉంచుతారట. చంద్రుడిపై విస్తారంగా ఇళ్లు కట్టేశాక కాలనీ కోసం అంగారకుడిపైకి వెళ్తారట. అంగారకుడి పైనా విశాలమైన కాలనీలు నిర్మించి.. మనుషులు మకాం పెట్టడానికి అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తారట. ఇదంతా ఎందుకంటే... ఇప్పటికే మితిమీరిన జనాభాతో భూమి కిక్కిరిసిపోతోంది. మరో యాభై ఏళు దాటితే పరిస్థితి చాలా భయంకరంగా ఉంటుంది. భూమిపై కాలు మోపడానికి కూడా ఖాళీ స్థలం ఉండకపోవచ్చు. అప్పుడు కొత్తగా పుట్టబోయే వారికి భూమ్మీద నివసించడానికి చోటే ఉండదు. అలాంటి పరిస్థితుల్లో రాబోయే తరాల భూగ్రహ వాసులు ఏం చేయాలి? దానికి సమాధానంగానే చంద్రుడు, అంగారకుడిపై దృష్టి సారించారు ఖగోళ శాస్త్రవేత్తలు. ఆ కాలనీలు కానీ కట్టడం పూర్తయితే... భూమి నుంచి పెద్ద సంఖ్యలో జనం కొత్త గ్రహాలకు వలసపోతారన్నమాట! మరో వందేళ్లు దాటిందనుకోండి భూమిపై ఉన్న వారికి చంద్రుడిపైనా, అంగారకుడిపైనా కూడా చుట్టాలు ఉండచ్చు. భూమిపై ఉండేవారు మునుముందు తమ చుట్టాలను చూసి రావడానికి చంద్రుడిపైకి, అంగారకుడిపైకి అంతరిక్ష నౌకల్లో ప్రయాణం చేయాల్సి ఉంటుంది. భూమ్మీద జనాభా పెరిగిపోవడంతో పాటు.. రోజురోజుకీ పెరిగిపోతోన్న కాలుష్యం భూమిని ప్రమాదకరమైన గ్రహంగా మార్చేస్తోంది. భూమి చుట్టూరా ఉన్న వాతావరణమంతా విషమయమైపోతోంది. అంతులేని భూతాపం భూమిపై మానవ జాతి మనుగడకే సవాల్ విసురుతోంది. గాలితో పాటు భూమిలోని నీరు, అంతరిక్షం కూడా కలుషితమైపోతున్నాయి. వీటికితోడు మానవాళి వినాశనానికి దారి తీసే అణ్వాయుధాల భయమూ పెరుగుతోంది. ఏ క్షణంలో ఏ దేశం అణు బాంబును ప్రయోగిస్తుందో తెలీని ఉత్కంఠ నెలకొంది. అడిలైడ్‌లో 4వేల మంది అంతరిక్ష పరిశోధకులతో జరిగిన వార్షిక సమావేశంలో యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ ఈ కొత్త గ్రహాలపై కాలనీల ఏర్పాటు గురించి ఆశావహ దృక్పథంతో ప్రచారం చేసింది. అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుని అందులో 17 ఏళ్లుగా నివసిస్తున్నామని ఈ సమావేశంలో స్పేస్ ఏజెన్సీ చెప్పుకొచ్చింది. చంద్రుడి ఉపరితలంపై శాశ్వత ఆవాసాల ఏర్పాటుకు అనువైన వాతావరణం ఉందనే తాము భావిస్తున్నామని ఏజెన్సీకి చెందిన శాస్త్రవేత్త పియరో మెస్సినా వివరించారు. రానున్న పదేళ్లల్లో చంద్రుడిపై గ్రామం నిర్మాణానికి సంబంధించి అనువైన సమాచారాన్ని సేకరించి ప్రణాళికలు రూపొందించేందుకు మిషన్లను తయారు చేస్తున్నట్లు మెస్సినా పేర్కొన్నారు.మొత్తం మీద 'మా పెద్దబ్బాయి భూమ్మీద పని చేస్తున్నాడు. రెండో అబ్బాయి చంద్రుడిపైనా... మా అమ్మాయి అంగారకుడిపైనా ఉద్యోగాలు చేసుకుంటున్నారు' అని తల్లిదండ్రులు మురిసి పోయే రోజులు దూరంలో లేవన్నమాట. అప్పుడు మూడు గ్రహాలపైనా చుట్టాలుంటారు.అన్నీ బానే ఉన్నాయి కానీ... అసలు సౌర వ్యవస్థలో ప్రాణులు జీవించడానికి ఆస్కారమున్న గ్రహాలున్నాయా అని? మనిషి ఆశాజీవి కదా! అసాధ్యమన్నదే తన డిక్షనరీలో లేదనుకుంటాడు. ప్రకృతినీ తాను శాసించేయగలనని అనుకుంటూనే ఉంటాడు. సాధ్యం కాని ఎన్నో ఘనతలను ఇలాంటి ధీమాతోనే సాధించి పారేశాడు కూడా! మరయితే మనిషి వేరే గ్రహాలపై కాపురం పెట్టేస్తాడా? ఏమో... గుర్రం ఎగరావచ్చు!!

# యూపీ చదరంగంలో కొత్త ఎత్తుగడలు

ఉత్తరప్రదేశ్‌లో ఇప్పుడు బ్రాహ్మణ, ఠాకూర్ వర్గాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతోంది. ఇది ప్రత్యక్ష రాజకీయ యుద్ధంగా మారి బీజేపీకి తీవ్ర నష్టం జరగక ముందే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ అధినాయకత్వం పావులు కదపటం ప్రారంభించింది. ఉత్తరప్రదేశ్ జనాభాలో 10 శాతంగా ఉన్న బ్రాహ్మణ వర్గం మొదటి నుంచీ బీజేపీకి సంప్రదాయ ఓటుబ్యాంకుగా ఉంది. అటువంటి ఓటుబ్యాంకును.. మరో బలమైన ఠాకూర్ సామాజిక వర్గానికి చెందిన సీఎం యోగి ఆదిత్యనాథ్ చర్యలు దూరం చేస్తున్నాయి. ఆయన 'ఠాకూర్ వాదాన్ని' ప్రమోట్ చేస్తూ బ్రాహ్మణులను పైకి రాకుండా చేస్తున్నారనే విమర్శ ఉంది. దీంతో కాశీ కారిడార్ ప్రారంభ కార్యక్రమాన్ని మోదీ తనంతతానై నడిపించారు. మొత్తం మీద యూపీలో ఈ పరిస్థితులు చిక్కుముడులను తలపిస్తున్నాయి. అక్కడి రాజకీయ చదరంగంలోని చిక్కుముడులు విప్పడం అసాధ్యం అనిపిస్తోంది కూడా! ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ కుల చదరంగం వైపు చూపు సారిస్తోంది. అయితే ఇప్పటికే కొన్ని కీలక దిగ్గజాలు, అప్రధానమైన బంట్లు పడిపోయే పరిస్థితి కనిపిస్తోంది. అధిక సంఖ్యలో బీజేపీకి ఎంపీలను అందించిన ఉత్తరప్రదేశ్ (యూపీ)లో నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా తలెత్తిన రైతుల ఆగ్రహ జ్వాలలను చల్లార్చడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రంగంలోకి దిగారు. ఏకపక్షంగా ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన తన ప్రసంగంలో పార్టీకి కలిగిన నష్టాన్ని పూడ్చుకునే ధోరణి కనిపించింది. వ్యవసాయ చట్టాలను తీవ్రంగా వ్యతిరేకించిన పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో జాట్ రైతులు అధికంగా ఉన్నారు. 2014 ఎన్నికల్లో ఆ ప్రాంతం నుంచి ఎక్కువ సీట్లు రావడం వల్లనే బీజేపీకి భారీ విజయం లభించింది. ముజఫర్‌నగర్ అల్లర్లు జరిగిన మరుసటి ఏడాదే జరిగిన ఈ ఎన్నికల్లో బీజేపీ శక్తిని అనేక రెట్లు పెంచిన ప్రాంతం ఇది. పశ్చిమ యూపీలోని జాట్ల కోపాన్ని తగ్గించడానికి, సాధ్యమైతే వారిని తిరిగి తమ వైపు తిప్పుకోవడానికి మోదీ నూతన వ్యవసాయ చట్టాల రద్దు నిర్ణయాన్ని ప్రకటించారు. పశ్చిమ యూపీలో హిందు ముస్లింల మధ్య నెలకొని ఉన్న కొన్ని అగాధాలను ఈ రైతు చట్టాల వ్యతిరేక ఉద్యమం కొంతవరకు పూడ్చగలిగింది. ఇప్పుడు రాష్ట్రం లోనూ, కేంద్రంలోనూ అధికారంలో ఉన్న బీజేపీకి ఈ మారిన పరిస్థితులు ప్రతికూలమైనవని వేరే చెప్పనవసరం లేదు. అందుకే మోదీ వెంటనే కొత్త వ్యూహాలతో దిద్దుబాటు



చర్యలకు తెరలేపారు. అక్టోబర్ 3వ తేదీన లఖింపూర్ ఖేరీలో వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ధర్నాచేసి ఇళ్లకు మరలిన రైతులను ఓ కాన్వాయ్‌లోని వాహనాలు ఢీకొట్టి నలుగురు రైతుల మరణానికి కారణం కావడం, ప్రతీకార దాడిలో ఓ జర్నలిస్ట్ మృతి చెందడం తెలిసిందే. రైతులను ఢీకొట్టిన ఒక వాహనం ఆ ప్రాంత బ్రాహ్మణ వర్గానికి చెందిన కేంద్ర హోం శాఖ సహాయమంత్రి అజయ్ మిశ్రా తేనీ కుమారునిదని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆయన ఆ ఏరియాలో అత్యంత ప్రభావవంతమైన నాయకుడు. అటువంటి నాయకుని కుమారునిపై ఎఫ్‌ఐఆర్ నమోదైంది. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఆ కేసును దర్యాప్తు చేయడానికి ఒక సిట్‌ను కూడా ఏర్పాటు చేసింది. అయితే ఈ వ్యవహారం కోర్టులకు చేరేటప్పటికి, సుప్రీం కోర్టు ఈ సిట్‌ను మానిటర్ చేయడం ప్రారంభించింది. అత్యున్నత న్యాయ స్థానం సిట్‌లో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్లను నియమించి దానిని మరింత శక్తిమంతం చేసింది. ఇప్పుడు సిట్ 'ఒక ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగిన కుట్ర' వల్లనే రైతు హత్యలు జరిగాయని నివేదిక ఇచ్చింది. దీంతో మంత్రి అజయ్ మిశ్రాకు పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. నిర్లక్ష్యమైన ర్యాష్ డ్రైవింగ్ వల్ల రైతు మరణాలు సంభవించాయని పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లో మొదట్లో పేర్కొన్నారు. అయితే సిట్ రిపోర్ట్ వచ్చిన తర్వాత ఆ ఆరోపణల స్థానంలో ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ)లోని వివిధ సెక్షన్ల కింద హత్య, నేరపూరిత కుట్ర, మరి కొన్ని ఇతర సీరియస్ ఆరోపణలను చేర్చారు. త్వరలో ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికలు జరుగబోతున్న నేపథ్యంలో.. బీజేపీలోని ఒక వర్గం నూతన రైతు చట్టాలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న రైతులను చంపడానికి కుట్ర పన్నిందని పేర్కొంటున్న ఈ కేసు బీజేపీ పాలిట పేలబోతున్న టైమ్ బాంబ్‌లా తయారైంది. సిట్ రిపోర్టు సంగతి ప్రస్తావించిన ఒక జర్నలిస్ట్‌పై సాక్షాత్తూ మంత్రి అజయ్ మిశ్రానే తీవ్ర పదజాలంతో మండిపడుతూ దాడిచేస్తున్న దృశ్యాలు ఉన్న వీడియో ఒకటి జనంలోకి వెళ్లిపోయింది. నిజానికి అక్టోబర్ 3న రైతు మరణాలు సంభవించడానికి కొన్ని రోజుల ముందే రైతులను ఆయన బహిరంగ వేదిక మీద నుంచి బెదిరించారు. ఈ నేపథ్యంలో ఎలా చూసినా అజయ్ మిశ్రాను పదవి నుంచి తొలగించాల్సిందే! అప్పుడు రైతులను, ఇప్పుడు జర్నలిస్టులను భయపెట్టిన అజయ్ మిశ్రా మంత్రి పదవికి ఏమాత్రం అర్హుడు కాదు.

బలమైన ఓటుబ్యాంకుల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం

ఒక పక్క రైతుల్లోని ఒక వర్గాన్ని శాంతింపచేసే ప్రయత్నం చేస్తూనే.. మరోపక్క ఉత్తరప్రదేశ్‌లో బ్రాహ్మణత్వానికి ప్రతినిధిగా బీజేపీ కేంద్ర నాయకత్వం చూపుతూ వచ్చిన వ్యక్తి చేసిన నష్టాన్ని పరిహరించేందుకు బీజేపీ నడుం బిగించింది. యూపీ జనాభాలో 10 శాతం బ్రాహ్మణులే ఉన్నారు. వీరు సిద్ధాంతపరంగా బీజేపీకి అనుకూలురని పరిగణించడం కద్దు. కానీ యూపీలో మరో బలమైన ఠాకూర్ కులానికి చెందిన ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 'ఠాకూర్‌వాదం' లేదా ఠాకూర్‌ల ఆధిపత్యం పెరగడానికి ఇతోధికంగా మద్దతు ఇస్తున్నాడనే ఆరోపణతో బ్రాహ్మణ వర్గం బీజేపీకి దూరమవుతున్నట్లూ విమర్శకులు భావిస్తున్నారు. ఇందువల్ల యూపీలో బీజేపీకి ఉన్న సంప్రదాయ ఓట్లు దూరమయ్యే అవకాశం ఉండటంతో ఆ పార్టీ దిద్దుబాటు చర్యలకు దిగింది.

బీజేపీకి యూపీలో 40 శాతం ఓట్లు ఉన్నాయి. ఆ పార్టీని ఓడించాలంటే మిగతా పార్టీలు అంతకన్నా ఎక్కువ ఓట్లు పొందాలి. అయితే ప్రస్తుతం ప్రతిపక్షాల మధ్య ఐక్యత లేకపోవడం, ప్రధాన పార్టీలన్నీ దేనికదే ఒంటరిగా ఎన్నికల బరిలో నిలవాలని భావించడంతో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లన్నీ చీలిపోయే అవకాశం ఉంది. ఈ పరిస్థితి బీజేపీకి అనుకూలించే అంశమే. యూపీలో మాయావతి నేతృత్వంలోని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ), అఖిలేశ్ యాదవ్ అధినేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) కన్నా వెనుకబడి ఉంది. అఖిలేశ్ అనేక చిన్న ఏక కుల పార్టీలతో పొత్తుపెట్టుకొని రేసులో ముందున్నారు. ప్రస్తుతం పోటీ ద్విముఖమే అనిపిస్తోంది. బీజేపీకి 10 శాతం ఓట్లు తగ్గితే అవి ఎస్పీ ఖాతాలో పడతాయని భావిస్తున్నారు (2017లో అఖిలేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జరిగిన ఎన్నికల్లో ఎస్పీకి 22 శాతం ఓట్లే పోలవ్వడంతో ఆయన పదవిని కోల్పోయారు). దీంతో అక్కడ పరిస్థితి రసకందాయంలో పడింది.

ప్రియాంక మేలుకొలుపుతో ఎస్పీకి లాభం

పార్లమెంట్ సమావేశాల సమయంలో వెలువడిన సిట్ రిపోర్ట్ ప్రతిపక్షాలకు మంచి ఆయుధం అయింది. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ప్రతిపక్షాల దాడికి నాయకత్వం వహించారు. అదే సమయంలో ఆయన సోదరి ప్రియాంకా గాంధీ ఉత్తరప్రదేశ్‌లో విస్తృతంగా పర్యటించి ఈ విషయంపై బీజేపీని ఎండగట్టారు. ఈ అంశం ద్వారా లబ్ధి పొందాలని ఆమె తీవ్రంగా ప్రయత్నించినా.. ప్రయోజనం మాత్రం ఎస్పీకే చేకూరుతుంది.. కాంగ్రెస్‌కు సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే శక్తి లేదని జనానికి తెలుసు. ఓడిపోయే పార్టీకి ఓటువేసి తమ ఓటును వ్యర్థం చేసుకోకూడదనే నియమాన్ని మన ఓటర్లు ఎటూ తప్పరు కాబట్టి.. గెలిచే పార్టీకే ఓటు వేస్తారు. ఆ విధంగా చూస్తే ప్రియాంక మేలుకొలుపు ఎస్పీకి లాభం చేకూర్చబోతోంది.

బీజేపీ ప్రచారంలో గమనించదగిన మరో విశేషం ఏమిటంటే.. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రాధాన్యాన్ని ప్రధాని మోదీ తగ్గించడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపించడం! ఇటీవల చోటుచేసు కున్న కాశీ కారిడార్ ప్రారంభోత్సవం ఒక రకంగా మతపరమైన వ్యవహారమే. ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఆ మతంలో యోగిగా గుర్తింపు పొందినవారు. కానీ ఈ కార్యక్రమంలో యోగి ఆదిత్య నాథ్‌ను పక్కన పెట్టి అంతా తానై కనిపించారు ప్రధాని మోదీ. ప్రస్తుతం బీజేపీలో బలమైన 'హిందూ హృదయ సమ్రాట్' ఎవరు అనే పోటీ ఏర్పడితే కచ్చితంగా అది మోదీయే అని చెప్పడానికి వీలుగా కాశీ కారిడార్ ప్రారంభ కార్యక్రమం సాగింది. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లో పరిస్థితులు చిక్కుముడులను తలపిస్తున్నాయి. కొన్ని ముడులు విప్పడం అసాధ్యం అనిపిస్తున్నది కూడా!


# ఇదేనా చేయూత?

స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా చేనేత ఉద్యమం ఉవ్వెత్తున సాగింది.దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కన్నా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఉద్యమంలో వేలాది కార్మికులు పాల్గొని ఉద్యమానికి అండగా నిలిచారు.. తెలుగు రాష్ట్రాల్లో 76వేల మగ్గాలు ఉండగా, తెలంగాణలోని సిరిసిల్లలోనే 46వేల మగ్గాలున్నాయి. ఆంధ్రప్రాంతంలో చీరాల,మంగళగిరి తదితర ప్రాంతాల్లో చేనేత మగ్గాలు వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. చేనేత కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసే పార్టీల నాయకులు అధికారంలోకి రాగానే ఈ రంగంపై పెనుభారాన్ని మోపుతున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ గత ఆగస్టులో చేనేత దినోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా చేనేతకు సౌకర్యాలను కల్పించ నున్నట్టు ప్రకటించారు.తీరాచూస్తే చేనేత ఉత్పత్తులపై వస్తు,సేవా పన్ను (జీఎస్టీ)ని 5 శాతం నుంచి 12 శాతానికి కేంద్రం పెంచడం చేనేత వర్గాలకే కాకుండా బడుగు,బలహీనవర్గాలకు ఆశ్చర్యాన్ని కలిగించింది.సామాన్యులు వినియోగించే వస్తువులపైనా, వస్త్రాలపైనా జీఎస్టీ ని తగ్గించాలనీ,వీలైతే తొలగించాలని చాలాకాలంగా రాజకీయ పార్టీలు కోరుతున్నాయి. జీఎస్టీ తగ్గించాల్సిందిపోయి చేనేత ఉత్పత్తులపై పెంచడాన్ని దేశంలో సామాన్య ప్రజానీకం తీవ్రంగా గర్హిస్తోంది.మగ్గాలపై అందమైన వస్త్రాలను ఉత్పత్తి చేయడంలో తెలుగురాష్ట్రాల్లో చేనేత కార్మికుల నైపుణ్యం అంతర్జాతీయంగా ఏనాడో గుర్తింపు పొందింది. బ్రిటిష్ వారి పాలనలో బ్రిటిష్ రాణికి అగ్గిపెట్టెలో పట్టే చేనేత చీరను కానుకగా పంపించిన మన చేనేత కార్మికుడు ఆమె ప్రశంసలు అందుకున్నాడు. చేనేత పరిశ్రమ వేలాది మందికి ఉపాధి కల్పిస్తోంది. మిల్లులతో పోటీ పడి చేనేత కార్మికులు ఆకర్షణీయమైన డిజైన్లలో చీరెలు, దుప్పట్లు, కర్టెన్లు తయారు చేస్తున్నారు. విదేశాల్లో మన చేనేత వస్త్రాలకు మంచి గిరాకీ ఉంది.అంతర్జాతీయంగా, జాతీయంగా జరిగే వస్త్ర ప్రదర్శనల్లో చేనేత వస్త్రాలు ఎన్నో అవార్డులను గెల్చుకున్నాయి. ఇప్పటికీ గెల్చుకుంటున్నాయి.చేనేత కార్మికుల్లో అంకితభావం, పట్టుదల, నైపుణ్యం, దానిని ప్రదర్శించే ఓరిమి ఉన్నాయి. మహాత్మాగాంధీ స్వాతంత్ర్యోద్యమంలో విదేశీ వస్త్ర బహిష్కరణకు పిలుపు ఇస్తూ చేనేత వస్త్రాలను ధరించాలని గళమెత్తారు. మగ్గాలపై వస్త్రాలనేతను ప్రోత్సహించడం కోసమే స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ శాఖల్లో చేనేత వస్త్రాలను వాడాలనే సర్క్యులర్లు తొలిరోజుల్లో వెలువడ్డాయి. అయితే,మిల్లు వస్త్రాల పోటీ పెరగడంతో అలాంటి సర్క్యులర్లన్నీ మూలబడ్డాయి. ముంబాయి, తదితర ప్రాంతాల్లో నూలు మిల్లుల ప్రాబల్యం పెరగడం, మిల్లు యజమానులకు రాజకీయ నాయకుల అండ ఉండటంతో ప్రభుత్వంలో తమ మాటను నెగ్గించుకోగలుగుతూ వస్తున్నారు. చేనేత రంగంపై ప్రభుత్వం శీతకన్నుకు రాజకీయ ప్రాబల్యం లేకపోవడమే కారణం. చేనేత రంగానికి చెందిన పలువురు ప్రముఖులు ఎమ్మెల్యేలు,ఎంపీలుగా ఎన్నికై ఈ రంగానికి సాయం కోసం ఒత్తిడి తెస్తూనే ఉన్నారు.అయితే, ఆధునిక మగ్గాలు, పవర్ లూమ్స్ ప్రభావంతో చేనేత రంగాన్ని ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను (ఎస్ఎంఈలను) ప్రోత్సహించడం కోసం పథకాలు ప్రవేశపెట్టిన కేంద్రం చేనేత రంగంపై అదనపు భారాన్ని ఎందుకు మోపుతోందో అర్థంకాని విషయం. ఇంతవరకూ అసంఘటితంగా ఉన్న చేనేత రంగం ఇప్పుడిప్పుడే సంఘటిత రంగంగా రూపుదిద్దుకుంటున్నది. ఈ రంగంలో



పనిచేసే కార్మికులు ప్రావిడెంట్ ఫండ్, బీమా, ఈఎస్ఐ పథకాల పరిధిలోకి వస్తున్నారు. చేనేత వస్త్రాలకు తగిన మార్కెటింగ్ సదుపాయాలను కల్పించాల్సిన బాధ్యత కేంద్రానిదే. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వాటి స్థాయి లో చేనేత వస్త్రాల వాడకాన్ని ప్రోత్సహించాల్సి ఉంది. గ్రామీణ, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించేందుకే మహాత్మాగాంధీ ఖాదీ వస్త్రాలను అందరూ ధరించాలని పిలుపు ఇచ్చారు. అయితే, సొంత రాట్నంపై వడికిన నూలుతో కాకుండా,మరయంత్రాలపై తయారైన నూలుతో ఉత్పత్తి అయిన ఖాదీ వస్త్రాలనే ఆయన వారసులుగా చెప్పుకునే వారు వినియోగిస్తున్నారు. వస్త్ర పరిశ్రమ కొందరి చేతుల్లో బందీ అయిందని చేనేత కార్మికుల సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు.

# ఆంధ్ర అలా...తెలంగాణ ఇలా..!



అమరావతి, డిసెంబర్ 27, :రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు సినిమా టికెట్ల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ రేట్లు తగ్గిస్తే.. తెలంగాణలో మాత్రం టికెట్ ధరలు పెంచడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్‌లో సినిమా టికెట్ ధరలను తగ్గిస్తూ జీవో జారీ చేయగా.. ప్రస్తుతం హైకోర్టులో దీనిపై విచారణ కొనసాగుతోంది. మరోవైపు తెలంగాణలో సినిమా టికెట్ రేట్లు పెంచుకునేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం తాజాగా జీవో జారీ చేసింది. తెలంగాణ సర్కారు నిర్ణయంపై టాలీవుడ్‌లో హర్షం వ్యక్తం అవుతోంది. ఇది సినిమా థియేటర్ల మనుగడకు.. సినిమా మీద బతికే వేలాదిమంది కార్మికులు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, నిర్మాతలకు మేలు చేస్తుందని సినీ ప్రముఖులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయం తెలంగాణలో, ముఖ్యంగా హైదరాబాద్‌లో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని పలువురు ఫిల్మ్‌మేకర్స్ పేర్కొంటున్నారు. అయితే తెలంగాణలో టిక్కెట్ ధరల పెంపు విషయంలో మెగాస్టార్ చిరంజీవి కీలక పాత్ర పోషించారని తెలిసింది. చిరంజీవి విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం సినిమా టికెట్ల ధరల విషయం మీద చర్చలు జరిపి.. ధరలు పెంచుకోడానికి అనుమతిస్తూ జీవో జారీ చేసింది.

దీంతో రాష్ట్రంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటోందని స్పష్టమైంది. ఇప్పటికే హైదరాబాద్ దేశంలో ప్రముఖ సినీ కేంద్రంగా పేరుగాంచింది. ఇక్కడి సినిమా స్టూడియోలలో తెలుగు సినిమాలే కాదు తమిళం, మలయాళం, కన్నడ భాషల చిత్రాలతో పాటు బాలీవుడ్ సినిమాలు కూడా చిత్రీకరణ జరుపుకుంటున్నాయి. సినిమా షూటింగ్‌ల అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కొంత కాలం క్రితం సింగిల్ విండో సిస్టమ్‌ను ప్రవేశపెట్టింది. ఇటీవల సింగిల్ స్క్రీన్ థియేటర్లలో పార్కింగ్ ఫీజు వసూలుకు కూడా ప్రభుత్వం అనుమతినిచ్చింది. అవసరమైతే థియేటర్లలో ఐదవ షోకు కూడా ప్రభుత్వం అనుమతినిస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా టికెట్ రేట్ల పెంపుకు అవకాశం కల్పించడంతో ఫిల్మ్‌మేకర్స్ హ్యాపీగా ఉన్నారు. ఈ సానుకూల నిర్ణయాలన్నీ రాష్ట్రంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని ఫిల్మ్‌మేకర్స్ చెబుతున్నారు. ఇండియాలో మిగతా ఇండస్ట్రీలతో పోల్చుకుంటే టాలీవుడ్ టాప్‌లో ఉంది. అందుకు తగ్గట్టుగానే మన సినిమాల నిర్మాణం ఉండేలా.. నిర్మాతలు బడ్జెట్ విషయంలో రాజీపడకుండా ముందుకు వెళ్తున్నారు. ఇప్పుడు ఎంత పెద్ద సినిమా అయినా వారం రోజులు మాత్రమే థియేటర్‌లో ఉండే పరిస్థితి వచ్చింది. పైరసీ, ఓటీటీలను తట్టుకొని ఆ వారంలోనే సినిమాకు పెట్టిన పెట్టుబడి వెనక్కి రాబట్టాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఏపీలో తక్కువ టికెట్ ధరలతో సినిమాకు పెట్టిన బడ్జెట్ రికవరీ చేయలేమని నిర్మాతలు, ఎగ్జిబిటర్స్ అభిప్రాయం పడుతున్నారు. అందుకే టికెట్ ధరల మీద పునరాలోచించుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. అయితే తెలంగాణలో టికెట్ రేట్ల పెంపుతో నిర్మాతలు ఎంతో ఆనందంగా ఉన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన సెంటర్లతో పాటు అత్యధిక థియేటర్లు ఉన్న హైదరాబాద్‌లో సినిమాలు వారం రోజుల పాటు హౌస్‌ఫుల్ కలెక్షన్లతో ఆడితే నైజాం డిస్ట్రిబ్యూటర్లకు లాభాలు వచ్చినట్టే. రాబోయే రోజుల్లో ఆర్ఆర్ఆర్, రాధే శ్యామ్‌తో సహా పలు పెద్ద సినిమాలు విడుదలవుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో టికెట్ ధరల పెంచుకునేందుకు అవకాశం కల్పించడం నిర్మాతలకు ఎంతో ఊరటనిచ్చింది. వాస్తవానికి ఒక సినిమా విడుదలైతే నిర్మాతలే కాకుండా బయ్యర్లు, థియేటర్ యజమానులు, క్యాంటీన్ నిర్వాహకులు, థియేటర్‌లోని పార్కింగ్ సిబ్బంది.. ఇలా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో కుటుంబాలు బతుకుతుంటాయి. థియేటర్లు సవ్యంగా నడిస్తే వాటిపై ఆధారపడి జీవించేవారు సంతోషంగా ఉంటారు. అయితే ఏపీలో పరిస్థితులు ఇలాగే కొనసాగి థియేటర్ల నిర్వహణ కష్టంగా మారితే.. వచ్చే రెండేళ్లలో సింగిల్ థియేటర్లు చాలా వరకూ సూపర్ మార్కెట్లుగా, కల్యాణ మండపాలుగా రూపాంతరం చెందుతాయనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అక్కడ గత కొన్ని రోజులుగా ఏపీలో పలు థియేటర్లు మూతపడ్డాయి. రాబోయే రోజుల్లో థియేటర్ల పరిస్థితి మరింత కష్టంగా మారనుందని అంటున్నారు. తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తరువాత తెలుగు చిత్ర పరిశ్రమపై భిన్న కథనాలు వినిపించాయి. చిత్ర పరిశ్రమ విశాఖ తరలిపోతుందని, ? నెల్లూరు వెళ్తుందని? ఎక్కడికి వెళ్లదు, ఇక్కడే ఉంటుందని? పలువురు సినీ ప్రముఖులు చెబుతూ వచ్చారు. అయితే అన్ని విధాల హైదరాబాద్‌లో స్థిరపడిన చిత్ర పరిశ్రమ వారు కదిలే అవకాశం ఏమాత్రం ఉండదు. తెలంగాణ ప్రభుత్వం చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలతో వారు హైదరాబాద్‌లోనే ఉంటున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడిన తర్వాత వైజాగ్‌ను సినిమా ఇండస్ట్రీ హబ్ చేస్తామని అప్పటి ఏపి పాలకులు అన్నారు. భీమిలి ప్రాంతంలో 316 ఎకరాలు కేటాయిస్తామని చెప్పారు. అదే సమయంలో సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రెండు వేల ఎకరాలు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు ప్రకటించారు. ఈ పరిస్థితులలో కొందరు తెలుగు సినిమా నిర్మాతలు సందిగ్ధంలో పడ్డారు. ఇక్కడే ఉందామా? అటు వెళ్దామా? అని ఆలోచించారు. చివరికి ఎక్కువమంది హైదరాబాద్‌లోనే స్థిరపడాలని నిర్ణయించుకున్నారు. ఎందరో సినీ ప్రముఖుల కృషి వల్ల టాలీవుడ్ చెన్నై నుంచి హైదరాబాద్‌కు తరలివచ్చింది. భాగ్యనగరంలో ఎన్నో అందమైన ప్రాంతాలున్నాయి. షూటింగ్‌కు అనువైన ప్రాంతాలు ఉన్నాయి కాబట్టి చాలా సినిమాలు హైదరాబాద్‌లోనే తెరకెక్కుతున్నాయి. ఇక్కడ చార్మినార్, గోల్కొండ లాంటి చారిత్రక కట్టడాలున్నాయి. అవికూడా తెలుగు సినిమాకు వరంగా మారాయి. ఈ చారిత్రక ప్రాంతాల్లో తెలుగు సినిమాలే కాదు దక్షిణాది భాషా చిత్రాలు, బాలీవుడ్ సినిమాలు షూటింగ్ జరుపుకున్నాయి. అదేవిధంగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ఉన్న స్టూడియోలు షూటింగ్‌కు ఎంతో అనువుగా ఉంటాయి. ఈ ప్రాంతాల్లో ఎక్కువ మంది సినీ ప్రముఖులు నివాసముంటున్నారు. అదేవిధంగా పాతబస్తీ నేపథ్యంలో కూడా చాలా సినిమాలు తెరకెక్కుతుంటాయి. అయితే వైజాగ్‌లో కూడా పలు సినిమాల షూటింగ్స్ జరుగుతూనే ఉన్నాయి. అక్కడ ఆర్‌కె బీచ్‌తో పాటు అందమైన ప్రాంతాలు కూడా ఉన్నాయి. దీంతో కొందరు నిర్మాతలు, దర్శకుల చూపు విశాఖ వైపు ఉంది. మరి కొందరు ఇక్కడ, అక్కడ రెండు చోట్ల చిత్ర పరిశ్రమ కొనసాగాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు సినీ ప్రముఖులు వైజాగ్‌లో భూములు కూడా కొనుగోలు చేశారు. కానీ ఇప్పటికే సినీ హబ్‌గా పేరుగాంచిన హైదరాబాద్‌లో ఉన్నన్ని సదుపాయాలు వైజాగ్‌లో సమకూరడానికి చాలా కాలం పడుతుంది. దీంతో ఎక్కువ మంది సినీ ప్రముఖులు హైదరాబాద్‌లోనే తెలుగు చిత్ర పరిశ్రమ కొనసాగడం శ్రేయస్కరమని భావిస్తున్నారు. వైజాగ్‌లో తరచుగా వచ్చే తుఫానులు, భారీ వర్షాల కారణంగా సినీ స్టూడియోలు దెబ్బతినే అవకాశం ఎక్కువగా ఉందని కూడా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రిస్క్ చేయడం ఎందుకని హైదరాబాద్‌లోనే టాలీవుడ్ కొనసాగాలని అనుకుంటున్నారు. దీంతో పాటు తెలంగాణ సిఎం కెసిఆర్ తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధి కోసం పలు చర్యలు తీసుకుంటున్నారు.

## ఆన్ లైన్ క్లాసులుపై చర్చోపచర్చలు



హైదరబాద్, డిసెంబర్ 27 :తెలంగాణలో ఇంటర్ ఫస్టియర్ ఫలితాల ప్రకటన నుంచి పాఠాలు నేర్చుకోవాల్సి ఉందా? విద్యార్థుల్ని కనీస మార్కులతో పాస్ చేస్తే సమస్య పరిష్కారమైనట్టేనా? జరిగిన తప్పుల్ని సరిద్దిద్దుకునేది ఎలా?తెలంగాణలో ఇంటర్ ఫస్టియర్ ఫలితాల సరళిపై విశ్లేషణ చేయాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఫలితాలను సీరియస్‌గా తీసుకోవాలని ఫెయిలైన విద్యార్థుల్ని పాస్ చేసి చేతులు దులుపుకోవడం కరెక్ట్ కాదని విద్యా రంగ నిపుణులు అంటున్నారు. ఫలితాలను అన్ని కోణాల్లో బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.ఇంటర్ ఫస్టియర్ ఫలితాలు పరిశీలిస్తే ఫెయిలైన విద్యార్థులు దారుణంగా విఫలమైతే పాస్ అయిన విద్యార్థులు మంచి మార్కులతో పాస్ అయ్యారు. ఇంటర్‌నెట్ అందుబాటులో లేక, ఆన్‌లైన్ తరగతులు అందుకోలేక ఫెయిలైన విద్యార్థులు నష్టపోతే? ఆన్‌లైన్ క్లాసుల్ని చక్కగా అందిపుచ్చుకున్న విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకున్నారు. 4 లక్షల 59 వేల 242 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే? 2 లక్షల 24 వేల 12 మంది పాస్ అయ్యారు. 2 లక్షల 35 వేల 230 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. 49 శాతం పాస్ అయితే? 51 శాతం ఫెయిల్ అయ్యారు. పాస్ అయిన వారిలో 51 శాతం మంది 75 శాతం కన్నా ఎక్కువ మార్క్స్ తెచ్చుకున్నారు. మరో 30 శాతం మంది 60 నుంచి 75 శాతం మధ్య మార్కులు తెచ్చుకున్నారు. అంటే పాసైన విద్యార్థుల్లో ఫస్ట్ క్లాస్ తెచ్చుకున్న వారు 80 శాతానికి పైగానే ఉన్నారు. పాసైన, ఫెయిలైన విద్యార్థుల అభ్యాసనంలో తేడా చాలా స్పష్టంగా కనిపిస్తోంది.విద్యార్థుల తప్పేమీ లేదని? డిజిటల్ టీచింగ్ ప్రభావం ఫలితాల్లో కనిపిస్తోందని విద్యా రంగ నిపుణులు అంటున్నారు. ఎవరికైతే ఆన్‌లైన్ క్లాస్‌లు అందాయో వాళ్లు మంచి మార్కులు తెచ్చుకోగలిగారని, అందని వాళ్లు ఒకటి రెండు ప్రశ్నలకు కూడా సమాధానాలు రాయలేకపోయారని అంటున్నారు. ఎక్కువగా గ్రామీణ, పేద విద్యార్థులే నష్టపోయారని ఖాఖాఅ మాజీ చైర్మన్ ఘంటా చక్రపాణి అన్నారు. విద్యార్థులకు బ్లెండెడ్ మోడ్‌లో విద్య అందించాలని, ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోకపోతే ఒక జనరేషన్‌పై ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు.ఇంటర్ ఫస్టియర్ ఫలితాలు విడుదల చేశాక తలెత్తిన వివాదం తర్వాతైనా ప్రభుత్వం మేల్కొని? విద్యార్థుల భవిష్యత్ కోసం చర్యలు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. ఫెయిలైన వారిని పాస్ చేసినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదని? జాగ్రత్త పడకపోతే సెకండియర్‌లోనూ అలాంటి ఫలితాలే చూడాల్సి రావొచ్చని హెచ్చరిస్తున్నారు.

## ఈటల... ఆచితూచి అడుగులు

హైదరాబాద్, డిసెంబర్ 27, :వచ్చే ఎన్నికలు గెలవడం అంత సులువు కాదు. గట్టి పోటీ ఉంటుందన్నది కేసీఆర్ కు తెలుసు. అందుకే నేతలపై చర్యలు తీసుకునేందుకు కూడా కేసీఆర్ వెనకాడుతున్నారు. ప్రతి నేత వచ్చే ఎన్నికల్లో గెలుపులో కీలక భూమిక పోషిస్తారని భావించి ఆయన చర్యలకు దిగడం లేదు. మరోవైపు ఇతర పార్టీలోకి వెళ్లి ఆ పార్టీని బలోపేతం చేయడం కూడా కేసీఆర్ కు ఇష్టం లేదు. అందుకే ఈటల రాజేందర్ తో చర్యలు ముగిసినట్లేనన్న కామెంట్స్ గులాబీ పార్టీలో వినిపిస్తున్నాయి. అందుకే . ఈటల రాజేందర్ పార్టీలో బలమైన నేతగా అవతరిస్తారన్న ఏకైక కారణంతోనే ఆయనను కేసీఆర్ మంత్రి పదవి నుంచి తప్పించారు. ఆయన భూ కుంభకోణాలు చేశారని తప్పించారనడం ట్రాష్. పార్టీలో ఎప్పటికైనా ఇబ్బంది కల్గిస్తారనే ఆయనను పంపించి వేశారు. ఇక మిగిలిన నేతలను కేసీఆర్ ఎందుకు పట్టించుకోవడం లేదు. పార్టీకి డ్యామేజీ చేసినా వారిపై చర్యలుండవా? కేసీఆర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఖమ్మం స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్కడ తాతా మధు విజయం సాధించినా ఆయనకు వచ్చిన ఓట్లు చూస్తే పార్టీకి వెనక పోట్లు బాగా పడ్డాయనే చెప్పాలి. దీనికి కారణం ఎవరో అందరికీ తెలుసు. దీనిపై పార్టీ జిల్లా నేతలు అధినాయకత్వానికి నివేదిక కూడా పంపారు. పలానా నేత కారణంగానే తాతా మధుకు పడాల్సిన ఓట్లు కాంగ్రెస్ కు పడ్డాయని బహిరంగంగానే టీఆర్ఎస్ నేతలు చెప్పుకుంటున్నారు. కానీ ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే బలమైన వర్గం ఓట్లు దూరమవుతాయని భావించి కేసీఆర్ చర్యలకు ఉపక్రమించలేదంటారు. ఆయనంతట ఆయనే పార్టీ నుంచి వెళ్లిపోతే పరవాలేదు కాని, తాము సస్పెండ్ చేస్తే లేనిపోని సానుభూతి తెచ్చుకుని వెళతారని కేసీఆర్ మిన్నకున్నారంటారు. ఆయన గతంలో ఉన్నత పదవిని వేరే పార్టీ నుంచి గెలిచారు. తర్వాత టీఆర్ఎస్ లోకి వచ్చారు. ఆయనకు అందుకే ఇంతవరకూ ఏ పదవి కేసీఆర్ ఇవ్వలేదంటారు. ఆయనంతట ఆయనే వెళ్లాలని కేసీఆర్ కోరుకుంటున్నారు. తనపై సస్పెన్షన్ వేటు వేయాలని సదరు నేత కోరుకుంటున్నారు. మొత్తం మీద ఎన్నికలకు ముందే ఏదైనా జరగొచ్చేమో కాని ఇప్పుడల్లా చర్యలుండవు. ఆయన పార్టీని వీడేదుండదు.

## ఇక వ్యవసాయంలో డ్రోన్..

న్యూఢిల్లీ, డిసెంబర్ 27, :వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. దీని ద్వారా వ్యవసాయాన్ని హైటెక్‌గా మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. డ్రోన్ల వినియోగం వల్ల రైతులకు సమయం ఆదా అవుతుందని, ఖర్చు కూడా తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇవే కాకుండా అనేక ఇతర ప్రయోజనాలు కూడా ఉంటాయని చెబుతున్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగానికి సంబంధించి కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ ఇటీవల స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్‌ఓపి)లను జారీ చేశారు. ఈ నేపథ్యంలో వ్యవసాయంలో డ్రోన్‌లను ఏ విషయాల కోసం ఉపయోగిస్తారో తెలుసుకుందాం. అదేవిధంగా డ్రోన్లు పొందడానికి రైతులు ఏమి చేయాలి? ఈ డ్రోన్ల ధర ఎంత? డ్రోన్ల వినియోగం వ్యవసాయాన్ని ఎలా మార్చగలదు?వంటి విషయాలను కూడా తెలుసుకుందాం..డ్రోన్‌లను వ్యవసాయంలో పురుగుమందులు .. ఎరువులు పిచికారీ చేయడానికి అలాగే పంటలు విత్తడానికి ఉపయోగిస్తారు. డ్రోన్ టెక్నాలజీలో కృత్రిమ మేధస్సును చేర్చడంతో, పంట పర్యవేక్షణ .. పోషకాల నిర్వహణ కూడా జరుగుతుంది. పంట.. ఖచ్చితమైన మొత్తాన్ని కూడా అంచనా వేయవచ్చు.ప్రస్తుత పరిస్థితుల్లో రైతులందరికీ డ్రోన్లు కొనుగోలు చేయడం సాధ్యం కాదు. ఎందుకంటే అవి చాలా ఖరీదైనవి. 10 లీటర్ల సామర్థ్యం కలిగిన డ్రోన్ ఖరీదు దాదాపు రూ. 6-10 లక్షలు. అయితే, అగ్రి డ్రోన్ సేవలను అందించే అనేక కంపెనీలు మార్కెట్లోకి వచ్చాయి. అంటే, మీరు మీ పొలంలో పురుగుమందులు పిచికారీ చేయాలనుకుంటే లేదా పంటను పర్యవేక్షించాలనుకుంటే, ఈ కంపెనీలు మీ కోసం ఒక ఎకరానికి ఈ పనిని కేవలం ఒక ఫోన్ కాల్‌లో చేస్తాయి. అగ్రి డ్రోన్ సేవలను అందించే మారుత్ డ్రోన్స్ అటువంటి సంస్థ. ఎకరానికి రూ. 500 చొప్పున తమ కంపెనీ ఈ పనికి వసూలు చేస్తుందని మారుత్ డ్రోన్స్ వ్యవస్థాపకుడు ప్రేమ్ కుమార్ విస్లావత్ తెలిపారు. రైతు డ్రోన్ కొనాలంటే 10 లీటర్ల సామర్థ్యం ఉన్న డ్రోన్ ధర రూ. 6-10 లక్షల మధ్య వస్తుందన్నారు. దీని తరువాత, డ్రోన్ ఎగరడానికి రైతు డ్రోన్ పైలట్ శిక్షణ కూడా తీసుకోవలసి ఉంటుంది. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసీయే) సర్టిఫికేట్ పొందిన పైలట్‌లు మాత్రమే అగ్రి డ్రోన్‌లను నడపగలరు. డ్రగ్ స్ప్రేయింగ్‌ఇతర ప్రయోజనాల కోసం డిజిసీయే సర్టిఫికేట్ డ్రోన్‌లను మాత్రమే ఉపయోగిస్తారు.డ్రోన్ పైలట్లకు శిక్షణ ఇవ్వడానికి భారతదేశంలో దాదాపు 40 స్కూల్స్ ఉన్నాయి , వీటిని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఆమోదించింది. డ్రోన్ల డిమాండ్ దృష్ట్యా, అనేక పాఠశాలలు కూడా తెరవబడుతున్నాయి. ఇటీవల మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో అగ్రి డ్రోన్‌లకు సంబంధించి ఓ మేళా నిర్వహించారు. ఇందులో చాలా డ్రోన్ తయారీ కంపెనీలు పాలుపంచుకున్నాయి. ఫెయిర్‌ను ప్రారంభించడానికి వచ్చిన ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ డ్రోన్ టెక్నాలజీని కొత్త విప్లవంగా అభివర్ణిస్తూ 5 డ్రోన్ పాఠశాలలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఒక అంచనా ప్రకారం, ప్రస్తుతం దేశంలో 1,000 మందికి పైగా డ్రోన్ పైలట్ల కొరత ఉంది. డ్రోన్ల వినియోగం వేగంగా పెరగడంతో



ఈ సంఖ్య మరింత పెరగనుంది. భారతదేశం జనాభా పరంగా ప్రపంచంలో రెండవ అతిపెద్ద దేశం .. విస్తీర్ణం పరంగా ఏడవ అతిపెద్ద దేశం. అటువంటి పరిస్థితిలో, ఇంత పెద్ద జనాభాకు ఆహార భద్రత కల్పించడం చాలా సవాలుగా ఉంది. అందువల్ల సంప్రదాయ వ్యవసాయానికి బదులు ఆధునిక, సాంకేతిక వ్యవసాయాన్ని విస్తరించాల్సిన అవసరం ఉంది. సాగు ఖర్చులు పెరగడం, ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు కూడా వ్యవసాయంలేక నష్టపోతున్నారు. అటువంటి పరిస్థితిలో, డ్రోన్‌ల వంటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చేసే ఖచ్చితమైన వ్యవసాయం. దేశంలోని రైతులకు మెరుగైన ఎంపికలను అందిస్తుంది. డ్రోన్లను ఉపయోగించి, రైతులు ఖర్చు తగ్గించడం.. సమయం ఆదా చేయడం ద్వారా తమ ఆదాయాన్ని పెంచుకోవచ్చు. సాంప్రదాయ పద్ధతిలో పురుగుమందులు పిచికారీ చేయడం వల్ల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. కానీ డ్రోన్ల వాడకంతో దీనిని నివారించవచ్చు. వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ డ్రోన్‌ల ఎస్‌ఓపి ని జారీ చేశారు. వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగానికి సంబంధించి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్‌ఓపి)ని మంగళవారం జారీ చేశారు. ఎస్‌ఓపిలో విమానయాన అనుమతులు, ప్రాంత దూర పరిమితులు, బరువు వర్గీకరణ, రద్దీగా ఉండే ప్రాంతాల పరిమితులు, డ్రోన్ రిజిస్ట్రేషన్, భద్రతా బీమా, పైలటింగ్ సర్టిఫికేషన్, ఆపరేటింగ్ ప్లాన్‌లు, ఎయిర్ ఫ్లైట్ జోన్‌లు, వాతావరణ పరిస్థితులు .. అత్యవసర నిర్వహణ ప్రణాళికలు, ఇతర అంశాలు ఉన్నాయి. ఎస్‌ఓపి గురించి మాట్లాడుతూ, వివిధ పంటల ప్రకారం పురుగుమందుల వేగం, ఎత్తు .. మొత్తాన్ని సెట్ చేయాల్సి ఉంటుందని మారుత్ డ్రోన్ వ్యవస్థాపకుడు చెప్పారు. ఈ విషయాలన్నింటిలో రైతులకు ఎస్‌ఓపి సహాయం చేస్తుంది.

## పుట్ట ఎల్లమ్మ నిర్మాణానికి దాతల ఆర్థిక సహాయం



ఇబ్రహీంపట్నం డిసెంబర్27( ప్రజా పాలన ప్రతినిధి ): మండలం లోని డబ్బా గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బుట్ట ఎల్లమ్మ నిర్మాణానికి డబ్బా సర్పంచ్ లింగంపల్లి గంగాధర్ 5016. ఎంపీటీసీ దేశెట్టి శాంతి జీవన్ 5016 లు. మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య 5016 రూపాయలను గౌడ సంఘం సభ్యులకు దాతలు అందించారు. కాగా దాతలను గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ఎలుక అశోక్ గౌడ్. నేరెళ్ల సత్యనారాయణ గౌడ్. అబ్బూరి ఎల్లా గౌడ్. అబ్బూరి లింగ గౌడ్. నేరెళ్ల అంజా గౌడ్. నేరెళ్ల సంజీవ్ గౌడ్. అబ్బూరి దశ గౌడ్. మీరు గన్ తదితరులు పాల్గొన్నారు.

## కెనడాలో కరాటే శిక్షణకు ఎంపికైన మణితేజ్





ఇబ్రహీంపట్నం డిసెంబర్ 27ప్రజాపాలన ప్రతినిధి :ఢిల్లీ 16వ నేషనల్ కరాటే ఛాంపియన్ సెలక్షన్ లో ఎంపికై ఇంటర్నేషనల్ సెల్ఫ్ ట్రైనింగ్ క్యాంప్ అంటారియో కెనడాలో శిక్షణ పొందడానికి ఎంపికైన సందర్భంగా మనితేజ్ ను తల్లిదండ్రులు, పోల్కంపల్లి గ్రామానికి చెందిన గుండ్ల లావణ్య బాల్రాజ్ గౌడ్ వారి కుమారుడు కూతుర్లు దిల్సుక్ నగర్ పబ్లిక్ స్కూల్ చదువుతున్నారు స్కూల్లో కరాటి నేర్చుకున్నారు ఉత్తమ కరాటి లో పోటిదారులుగా నిలిచి గెలుపొందారు ఉపాధ్యాయులు,సహకారంతో దిల్సుఖ్నగర్ స్కూల్ కు మంచి పేరు తెచ్చి పెట్టారు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు మరియు బంధువులు ఆనందం వ్యక్తం చేసి ప్రశంసించారు. ఎంపికైన వారిలోపోల్కంపల్లి గ్రామానికి చెందిన గుండ్ల సాత్విక బంగారు పతకం, గుండ్ల అశ్విత సిల్వర్, గుండ్ల మణి తేజ బంగారు పథకాలు కరాటేలో సాధించినందుకు పలువురు ప్రశంసించారు. అదే విధముగా పిల్లల తల్లిదండ్రులు గుండ్ల లావణ్య బాలాజీ గౌడ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.




ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |


## దేవాలయంకు 3 లక్షల విరాళం ఇచ్చిన ధర్మ దాత ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి..: పాలేరులో కందాల..



పాలేరు డిసెంబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి :తిరుమలాయపాలెం మండలంలో బాలాజీ నగర్ తండ గ్రామపంచాయతీ .బీచ్ రాజు పల్లి తండా లో సీతారాముల నూతన దేవాలయం పండుగ సందర్భంగా పెద్దలు పాలేరు శాసనసభ్యులు ఆపద్బాంధవుడు కందాల ఉపేందర్ రెడ్డి, 3.00000 లక్షల రూపాయలు ఈరోజు గుడి నిర్మాణమునకు ఇచ్చినారు. ఈరోజు ఈ కార్యక్రమంలోజిల్లా డిసిపిబి డైరెక్టర్ తిరుమలాయపాలెం పిఎసిఎస్ చైర్మన్ గోపాలకృష్ణ తిరుమలాయపాలెం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న,తిరుమలయపాలెం ఎంపీపీ బోడ మంగీలాల్,సర్పంచులు బోడ మంచ నాయక్. సర్పంచ్ మౌనిక. సర్పంచ్ భారతి, బిక్షం. ఎంపిటిసి అంబేద్కర్, ఎంపీటీసీ శాంతమ్మ, మోహన్, టిఆర్ఎస్ మైనార్టీ మండల అధ్యక్షులు చందు, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు భానోత్ బాలు నాయక్, చిత్రం పోలే పొంగు వెంకటేశ్వర్లు. టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు బోడ హెమ్లు.నేరేడు సత్యం. బుగ్గారపు శ్రీకాంత్. రాంబాబు. శ్రీను .హరి . ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ జూట మాటలు, నిరుద్యోగ జీవితాలతో ఆటలు: బీజేపీ యువ నాయకులు బీపీ నాయక్



బోనకల్, డిసెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి: నేడు బండి సంజయ్ నిరుద్యోగ దీక్షకు బిజెపి యువనేత ఎన్నారై బిపి నాయక్ మద్దతుగా సంఘీభావం తెలిపారు. అనంతరం బిపి నాయక్ మాట్లాడుతూ నిరుద్యోగ దీక్ష కు బయలుదేరుతున్న తనను అడ్డుకోవడం నిర్బంధించడం సిగ్గుచేటని అన్నారు. ఉద్యమ కాలం నుండి మొన్నటి ఉప ఎన్నికల వరకు లక్ష ఉద్యోగాలు, 50 వేల ఉద్యోగాలు అనే ఉత్త ఊపు దమ్ముడు మాటలతో కెసిఆర్, టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ జీవితాలతో ఆడుకుంటోందనీ , ఎంతోమంది యువత బలిదానాలను ప్రేరేపించింది ఖచ్చితంగా దొంగ మాటలే అని, రాష్ట్రంలో ఏటా నిరుద్యోగం పెరిగిపోతున్నదనీ త్వరలోనే నోటిఫికేషన్లు జాబ్ క్యాలెండరు ,లక్ష ఉద్యోగాలు అంటూ కేటీఆర్ నిరుద్యోగ భృతి కూడా కేసీఆర్ మోసపూరిత మాటలు నమ్మి తెలంగాణ యువత టిఆర్ఎస్ మాయలో పడ్డారనీ, ఇకనైనా మేల్కొని నిరుద్యోగులు అంతా ఏకమై ఎక్కడికక్కడ టిఆర్ఎస్ నాయకులను నిలదీయాలని యువతకు భరోసా నింపేందుకు వారి పక్షాన నిలబడి ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్న భారతీయ జనతా పార్టీ తో కలిసి రావాలని పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను చూడటమే ధ్యేయం..

### సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జీ తిరుమలరావు..



తల్లాడ, డిసెంబర్ 27 (ప్రజా పాలన న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీఎస్పీ సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి తేళ్ళూరి తిరుమల పిలుపునిచ్చారు. మంగళవారం తల్లాడ మండలం లోని పాత మిట్టపల్లి గ్రామంలో ఆ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ బహుజన వాదాన్ని బలంగా వినిపిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పార్టీ బలోపేతం లక్ష్యంగా పని చేయాలన్నారు. గతంలో ఓట్లు మావి.. సీట్లు మీవా..అన్నచందంగా ఉందని అలాకాకుండా ఓట్లు మావే.. సీట్లు మవే లాగా ఐక్యంగా పని చేయాలన్నారు. బీఎస్పీ అధినేత్రి బెహన్ కుమారి మాయావతి తెలంగాణపై దృష్టి సారించారని, తెలంగాణలో ముఖ్యమంత్రిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పగ్గాలు చేపట్టడం ఖాయమని జోస్యం చెప్పారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, కాంగ్రెస్, బిజెపి పార్టీల వల్ల ఎటువంటి ఉపయోగం లేదన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో తిరుగులేని శక్తిగా బహుజన సమాజ్ పార్టీ అవతరించబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహూ, జిల్లా ఇన్చార్జి మేకతోటి పుల్లయ్య, మట్టే గురుమూర్తి, ఇందౌజు భద్రగిరి, గజ్జల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ 97వ ఆవిర్భావ దినోత్సవం





వైరా: కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 96 వసంతాలు పూర్తిచేసుకుని 97 వ సంవత్సరంలో అడిగి తున్న సందర్భంగా గా వైరా మండలంలో వైరా మండల ఆఫీస్ నందు పార్టీ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు బండారుపల్లిముత్తయ్య చేతుల మీదగా జెండాను ఆవిష్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో లో మండల పార్టీ కార్యదర్శి యమల గోపాల్ రావు పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా పుట్టి 96 వసంతాలు పూర్తిచేసుకుని 97 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో ఈ 96 సంవత్సరాలలో ఎరా జెండా నిరంతరంబడుగు బలహీన వర్గాలకు కు కు అండదండలుగా నిలిచిందని పేద ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం పోరాడే జెండాని దేశములో కమ్యూనిస్టు పార్టీల అదే అంతిమ విజయమని నిరంతరం పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మూలించడంలో పోరాడే శక్తి ఒక కమ్యూనిస్టు పార్టీ కే ఉందని రాష్ట్రంలో అనేక పార్టీలు పుట్టి ఎన్నో అంతరించిపోయాయి ప్రపంచ దేశాలలో ఎక్కడైనా ఎగిరేది ఒక ఎర్ర జెండా అని వారన్నారు ఈ కార్యక్రమంలో లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తిరుమలి. చిరైతు సంఘం మండల నాయకులు కొండ రామకృష్ణ .మెట్టపల్లి రాఘవరావు. చింతపల్లి గోపాలరావు రాయి రవి. మూరుశ్రీను.ఏనుగంటి సత్యం. ముతా కొండ రాళ్ల రాంబాబు. బట్టు లక్ష్మయ్య . షేక్ షరీఫ్. తదితరులు పాల్గొన్నారు.

## రైతు గొంతుకకు సంకెళ్ళు...



ఎర్రుపాలెం డిసెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో వరి రైతుల తరపున ఎర్రవెల్లి లో రచ్చబండ కార్యక్రమానికి వెళుతున్న టి పి సి సి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ని అక్రమంగా అరెస్టు చేసిన విషయమై ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. గత కొంతకాలంగా వరి రైతుల విషయమై రాష్ట్రంలో జరుగుతున్న పరిమాణాలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో పండించిన పంటను కొనాల్సిన రాష్ట్రప్రభుత్వం ధాన్యం కొనకుండా కేంద్రంపై యుద్ధం అంటూ పనికిమాలిన పంచాయతీ తో రైతుల్లో గందరగోళం సృష్టించి వరి వేస్తే ఊరే? వరి వేసిన వాళ్లకు రైతుబంధు రాదు అని అనేక అపోహలు సృష్టించి, నీ సొంత ఫాం హౌస్ లో వరి సాగు చేస్తున్న విషయాన్ని మరచిన విషయమై మా నాయకుడు రచ్చబండ కార్యక్రమాన్ని పెడితే అట్టి కార్యక్రమాన్ని అడ్డుకోవడం చూస్తుంటే నిజంగా నీవు నీ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అనడంలో ఎటువంటి అతిశయోక్తి కాదు. ఇలాంటి అక్రమ అరెస్టులతో ఎంతోకాలం ప్రభుత్వాన్ని నడపలేవు అని ఖబర్దార్ కేసీఆర్ అని హెచ్చరించిన మండల కాంగ్రెస్ కమిటీ. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బండారు నరసింహారావు, ఎర్రుపాలెం సొసైటీ ఉపాధ్యక్షుడు కడియం శ్రీనివాసరావు, తలపు రెడ్డి నాగిరెడ్డి, మధుర యువజన ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీను బాషా, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబలను పరామర్శించిన కొడిమ్యాల మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు



కొడిమ్యాల, డిసెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండలం లోని కోనాపూర్ గ్రామంలో గ్రామసభ లో పాల్గొని గ్రామంలోనీ సమస్యలను ఏమ్మెల్యే సుంకే రవిశంకర్ ద్రుష్టికి తీసుకోని వెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం సర్పంచ్ స్వామిరెడ్డి తో కలిసి అంబేద్కర్ యూవజన సంఘం లో చేపడుతున్న ప్రహరీ గోడ నిర్మాణాన్ని పర్శిలించి గ్రామంలోని బోనగిరి రమేష్ తల్లి పోచమ్మ ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని గౌరపూర్ గ్రామంలోని టీఆర్ఎస్ నాయకుడు గౌడ అజయ్ నానమ్మ చనిపోగా వారి కుటుంబన్ని, మరియు ఇటీవలే నాచుపల్లి వద్ద రోడ్డు ఆక్సిడెంట్ లో మృతి చెందిన నర్సింహులపల్లి కి చెందిన గంట లచ్చయ్య గంగిరెద్దుల వారి కుటుంబన్ని పారమర్శించి తన ప్రగాఢ సానుభూతి నీ తెలియజేసి ఆర్థిక సహాయం అందించారు. మరియు చొప్పదండి మండలం లోని వేదురు గట్ట మాజీ సర్పంచ్ గుడిపాటి వెంకట్ రెడ్డి తల్లి గుడిపాటి దేవమ్మ మృతిచెందగా వారి కుటుంబన్ని పారమర్శించి మృతి గల కారణాల ను అడిగి తెలుసుకొని తమ సానుభూతి నీ తెలియజేశారు . ఈ కార్యక్రమం లో కోనాపూర్ సర్పంచ్ స్వామీరెడ్డి, గౌరపూర్ సర్పంచ్ బొడ్డు విజయలక్ష్మి -రమేష్, నర్సింహులపల్లి సర్పంచ్ తిరుపతి, టీఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఎండీ అక్బర్, బుర్ర సంతోష్, ఈరెల్లి నర్సయ్య, కాయిత రాజు, కే మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు





కొడిమ్యాల, డిసెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): హైదరాబాద్ లో జరిగే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ గారి నిరుద్యోగ దీక్ష కి తరలి వెళ్తారని ఉద్దేశంతో దీక్షను భగ్నం చేయుటకు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల బిజెపి నాయకులను కార్యకర్తలను కొడిమ్యాల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన ప్రభుత్వం వైఫల్యాన్ని ప్రజలకు తెలియజేస్తామన్నారు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇచ్చి నిరుద్యోగులను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు డబ్బు గౌతమ్ రెడ్డి , చెప్యాలఉపసర్పంచ్ గుంటి ఎల్లయ్య ,గోపాల్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు పిసరి నాగరాజు, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు బండారి నరేష్ ,పట్టణ అధ్యక్షుడు ఎర్రోజ శ్రీనివాసాచారి, ఓ బి సి మోర్చా మండల ఉపాధ్యక్షులు మొగిలి మల్లేశం, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు చొక్కా ల నరేష్ ,యువ మోర్చా నాయకులు భోగ రాకేష్, తదితరులు ఉన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.సంజయ్



జగిత్యాల, డిసెంబర్, 27 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం 2022 సంవత్సర నూతన క్యాలెండర్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్ది ఆనందం, ప్రధాన కార్యదర్శి ఎల్ల గంగరాజం,సంఘసభ్యులు, పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు స్థానిక బ్యాంకుల్లోనే తీసుకోవాలి: సిపిఎం డిమాండ్



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 27ప్రజాపాలన ప్రతినిధి :సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు స్థానిక బ్యాంకుల్లో తీసుకునేలా చర్యలు చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని సిపిఎం నాయకులు అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం పరిధిలో బండ లేమూర్ గ్రామానికి చెందిన పార్వతి అంజయ్య అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన ఖర్చులు రు.12000లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో మంజూరి కావడం జరిగింది. ఈ చెక్కు నేడు బాధితునికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పొచమోని కృష్ణ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చే డబ్బులు నిరుపేదల కు ఆర్థికంగా వెసలుబాటు ఇస్తుంది. కానీ వచ్చిన చుక్కలు స్థానిక బ్యాంకులో తీసుకోకుండా నగరంలో ఉన్న బ్యాంకు కు బాధితులను పంపిస్తున్నా రని అన్నారు. బాధితులు నగరానికి పోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున స్థానిక బ్యాంకుల్లోనే చెక్కులు తీసుకుని డబ్బులు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటేష్ వార్డు నెంబర్ జోగు రాజు, మాజి వార్డు సభ్యులు సుదర్శన్, కిషన్ నాయక్ , వెంకటేష్, రమేష్, రాములు, పోషమ్మ, గాలాయ్య తదతరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## ముద్రలు

అమ్మ, తాత అప్పుడప్పుడు ఇచ్చే ఒక్కొక్క పైసా జమ చేసి అయిదో తరగతిలో ఉన్నప్పుడు మొదటి సారిగా 90 పైసల్తో రిబేటు మీద చేనేత సహకార సంఘం షాపులో టవల్ కొన్నాను. (ఇపుడు అది 120 రూ॥) అలా సొంతంగా నా పైసలతో టవల్ కొన్నప్పుడు కలిగిన థ్రిల్, ఆత్మవిశ్వాసం మాటల్లో చెప్పలేనివి. ప్రపంచాన్ని జయించినంత ఆనందం. ఆ తర్వాత జమ చేసి పైసల్తో రూపాయి పావలా పెట్టి కోడిపెట్ట కొన్నాను. అది పెరిగి గుడ్లు పెట్టి పిల్లలయ్యాక, ఆ పిల్లలు గుడ్లు పెట్టే వయసుకెదిగాక తెల్ల విరేచినాల రోగంతో తల్లి కోడి సహా అన్నీ చనిపోయాయి. అప్పుడు ఆ బాధలో చాలా రోజులుండిపోయాను. నేను బడి నుండి వచ్చేసరికి కోడి పిల్లలు పరిగెత్తుకొచ్చి నా చుట్టే చేరేవి. కాళ్లలో దూరేవి. ఎంతో ప్రేమగా పెంచిన కోళ్లు ఒక్కొక్కటిగా చచ్చిపోతుంటే ఎంత ఏడ్చానో.మక్క గడక మా నిత్యాహారం. మొక్క జొన్నలు విసుర్రాయితో విసిరి, చాటతో పాతం చేస్తే ఒకవైపు పిండి, ఒకవైపు గడక వేరయ్యేది. గడకను ఉప్మాలా ఎసరు పెట్టి వండేవాళు ŋ. కాస్త ఆనపప్పు కారం, మామిడికాయ తొక్కు (మామిడి ఆవకాయనే మేం తొక్కు అంటాము) వేసుకొని తినేవాళ్ళం. పిండితో రొట్టెలు చేసేది. తాత తన ఖాతాదారుల దగ్గర పంటమీద కొన్ని వడ్లు కొనేవాడు. వాటిని ఎండవోసి పట్టిస్తే రెండు కుంచాలు వడ్లు, ఒక కుంచెడు బియ్యం అయ్యేవి. వీటిని మొదట్లో దంచేవాళ్లు. ఇంజన్‌తో నడిచే హల్లర్ పాత గంజ్‌లో ఒకటి, మంచినీళ్ళ బావివద్ద ఒకటి ఉండేవి. అక్కడికి తలపై మోసుకుపోయి పట్టించేవాళ్ళం.

మా ఇంటి నిండా రకరకాల వస్తువులు. చేనేత కులవృత్తికి సంబంధించిన అనేక ఇసిరెలు, పరికరాలు, బట్టలు నేసే మగ్గం, గుంట పనగడ, పంటెలు, పడుగు ఆశు పోసే పనే, కండెలు చుట్టే రాట్నం, మగ్గం గుంజలు వానలు వస్తే మగ్గం గుంటల్లో నీళ్ళు. మగ్గం గుంటలో కూర్చొని కాళ్ళతో తొక్కుతూ, చేతులతో నాడెను అటూ ఇటూ కుడతారు. నేసిన బట్టను చుట్టుకునే దోనుగు బొడ్డుకు తాకుతుంది. మగ్గం గుంటలో కూర్చున్నప్పుడు గాలి ఆడడానికి భూమికి రెండడుగుల ఎత్తున మట్టి గోడలో చిన్న దిడ్డి (కిటికీ). తొమ్మిది గజాల ఇల్లు అని పేరు. పది గజాల ఇంటిలో మట్టి గోడల మందం పోగా ఆరు గజాల పొడవు, రెండు గజాల వెడల్పుతో అరుగు. ఆ అరుగువెంట ఇల్లు. ఆ ఇంట్లో మగ్గం నేత. ఇల్లంతా చాపిన సరిచేసిన పడుగు. ఇల్లే ఒక కార్ఖాన. మగ్గం నేత పరికరాలు తగలకుండా ఇల్లు వాడుకోవాలి. ఒక మూలకు కంకతో చేసిన ల్యాకబద్దలు. పులిసిన గంజి కుండ. కండెలు, అరుగు ఇల్లు ఆనుకొని రెండు గజాల వెడల్పుతో మూడు గజాల గది. నాలుగు గజాల వెడల్పుతో మరో అర్ర. అది ఇప్పటి పరిభాషలో మాస్టర్ బెడ్‌రూం. అందులోనే పడమటి గోడకు కట్టెతో చేసిన తనాబి, గూళ్ళు గోడలోకి చొచ్చుకొని ఫ్రేం మాత్రం కనపడతాయి. అలాంటి ఒక తూర్పును చూసే తనాబిలో దేవుళ్ళ విగ్రహాలు. పూజలు. రాత్రి పడుకొనే నులక మంచాలు తెల్లారి లేవగానే ఎత్తాలి.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## మాటూరు లో వంగవీటి మోహన్ రంగ 33వ వర్ధంతి వేడుకలు



మధిర డిసెంబర్27 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండలం మాటూరు గ్రామపంచాయతీ బిసి కాలనీలో వంగవీటి మోహన రంగా 33వ వర్ధంతి సందర్భంగా మాట్లాడు గ్రామంలో బిసి కాలనీలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు వంగవీటి మోహన్ రంగ 33వ వర్ధంతి సందర్భంగా వంగవీటి మోహన్ రంగ మాటూరు బి.సి.కాలనీ గ్రామ ప్రజలు మరియు సర్పంచ్ లీలావతి ఈ సందర్భంగా మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా అన్ని కులాలను కలుపుకుంటూ అన్ని వర్గాలకు ఆదర్శంగా అధినేత మన మధ్య లేకపోయినా 33 వర్ధంతి వేడుకలను బీసీ కాలనీ వాసులు ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో శుభ పరిణామమని వారు తెలిపారు అనంతరం కాలనీ వాసులకు స్వీట్లు పంచుకొని వారితో మమేకమయ్యారు ఈ కార్యక్రమంలో కాల్ మీ ప్రజలు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొని దిగ్విజయం చేశారు

## కాంగ్రెస్ నాయకుల అరెస్టును ఖండించిన మధిర మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ



మధిర డిసెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంసెట్టి కిషోర్ అధ్యక్షతన పత్రికా విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి లివేమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డిలి మాట్లాడుతూ..టీపిసిసి అధ్యక్షుడు లిరేవంత్ రెడ్డిలి, సీఎల్పీ లీడర్ లిమల్లు భట్టి విక్రమార్కలి ఆధ్వర్యంలో ఎర్రవెల్లి లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే రచ్చబండ కార్యక్రమానికి వెళ్లకుండా మధిర మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులను నిర్బంధించ దాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఏమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజా సంఘాలు ప్రజావ్యతిరేక విధానాలపై ఆందోళనలు చేయకుండ అడ్డుకోవడం, పోలీసులతో నిర్బంధం ప్రయోగించడం టిఆర్ఎస్ నియంతృత్వ, నిరంకుశ పరిపాలనకు నిదర్శనం అన్నారు.రాబోయే రోజుల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అప్పుడు ఈ నిరంకుశ పాలనకు తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది అన్నారు.. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంసెట్టి కిషోర్‌లి మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిరియాల వెంకట రమణ గుప్తాలి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిచావా వేణులి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ లిమునుగోటి వెంకటేశ్వరరావులి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్‌లి మండల ఐఎన్టియుసి అధ్యక్షుడు లికోరం పల్లి చంటిలి మండల బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చి రామయ్యలి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిషేక్ జహంగీర్‌లి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్ర ఉద్దండయ్యాలి మాజీ సర్పంచ్ లికర్నాటి రామారావులి కాంగ్రెస్ నాయకులు లిఆదిమూలం శ్రీనివాసరావు మైలవరపు చక్రిలి మొదలగు వారు పాల్గొన్నారు

## బోనకల్ మండల బీజేపీ నాయకులు ముందస్తు అరెస్ట్



బోనకల్, డిసెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ బండి సంజయ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరగనున్న నిరుద్యోగుల సమస్యలపై నిరుద్యోగ దీక్షకు బయలుదేరిన జిల్లా మరియు బోనకల్ మండల బిజెపి నాయకులను మండల ఎస్సై తేజావత్ కవిత , ఏ ఎస్ ఐ వెంకట నారాయణ ముందస్తుగా అరెస్టు చేసినారు. అరెస్టయినవారిలో బీజేవైఎం మండల అధ్యక్షులు కాలసాని పరశురాం , జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ నాగేశ్వరరావు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవి , బీజేపీ యువనేత ఎన్ఆర్ఐ బీపీ నాయక్ , ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి మరీదు పరశురాముడు , కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు దంతేబోయిన సురేష్, ఆళ్ళపాడు గ్రామ అధ్యక్షుడు దోన్తేబోయిన వెంకట్రావు, ప్రచార కమిటీ కార్యదర్శి చెన్నకేసీ ఐతంరాజు, బాణోత్ బాలునాయక్ లు ఉన్నారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రజా గొంతుక వినిపించే నాయకులను నిర్బంధించి ముందస్తు అరెస్టులు తో ప్రభుత్వం వేధిస్తోంది ఇలాంటి చర్యలు కెసిఆర్ ప్రభుత్వానికి ఉరితాడై బిగుస్తుందని , రానున్న రోజుల్లో నిరుద్యోగులు ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పటానికి సిద్దముగా ఉన్నారని వారు అన్నారు.

## రచ్చబండ కార్యక్రమానికి వెళ్తున్న మండల కాంగ్రెస్ నాయకులు అరెస్ట్



బోనకల్, డిసెంబర్27 ప్రజాపాలన ప్రతినిధి: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గం ఎర్రవెల్లిలో తలపెట్టిన రచ్చబండ కార్యక్రమానికి వెళ్తున్న బోనకల్ మండల కాంగ్రెస్ నాయకులను బోనకల్ పోలీస్ సిబ్బంది తెల్లవారుజామున ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ముందస్తుగా అరెస్టు చేయడం సరైనది కాదని అన్నారు. రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తుందని, ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి రెండో పంట సాగు, ధాన్యం కొనుగోలు పై రైతులకు లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడిపల్లి కిశోర్ కుమార్,వైస్ ఎంపీపీ గుగులోత్ రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య భద్రు నాయక్,బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు మరీదు శ్రీను,చింతేటి సురేష్ లు ఉన్నారు.

## సుశీల కాలేజీలో అభినందన సభ



మధిర ప్రజా పాలన ప్రతినిధిడిసెంబర్27 మధిర మున్సిపాలిటీ పరిధిలో సుశీలా కాలేజీలో మొదటి సంవత్సర ఇంటర్మీడియట్ ఫలితాలు అభినందన సభ సమావేశానికి టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు నీ ఆయుధం అయితే విజయం నీ భానిస అవుతుంది: డా.కోట రాంబాబుఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించిన డా.కోట రాంబాబు మధిర లోని సుశీల కళాశాల నందు ఇటీవలే విడుదల అయిన ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ అమరనాథ్ అధ్యక్షతన ఘనంగా అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ప్రముఖ వైద్యులు లిడా.కోట రాంబాబు విచ్చేసి విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో రాంబాబు గారు మాట్లాడుతూ... కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని త్వరగా సాధించవచ్చు అని, అందరి ఆలోచనలు కూడా విజయం దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు అంతా కూడా మీ తల్లదండ్రులను ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ఉన్నత స్థానానికి వెళ్ళాలని కోరారు. ఉపాధ్యాయులను గౌరవిస్తూ, చెడు మార్గాలలో తప్పు దోవ పట్టకుండా అందరూ కూడా మంచిగా చదువుకొని మీరు చదువుకున్న కళాశాలకు అతిథిగా వెళ్ళాలని అన్నారు. అలాగే ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేశారుఅనంతరం కళాశాల అధ్యాపక బృందం అతిథిగా విచ్చేసిన డా.కోట రాంబాబు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అమరనాథ్, ప్రిన్సిపాల్ నవీన్ మిలీనియం స్కూల్ ప్రిన్సిపాల్ సునీల్ గోవింద్ విద్యార్థుల తల్లదండ్రులు, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



వెల్గటూర్, డిసెంబర్ 27 (ప్రజ పాలన ప్రతినిధి) : తెలంగాణ పి.సి.సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు వెల్గటూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రవల్లి లో రైతులతో రచ్చబండ కార్యక్రమం నకు మండల కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లకుండా మండల పోలీస్ అధికారులు అడ్డుకొని సోమవారం నాయకులను ముందస్తు అరెస్టు చేసిన వెల్గటూర్ ఎస్.ఐ నరేష్ అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించారు.అరెస్టయినవారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,సర్పంచ్ మురళి గౌడ్,సందీప్ రెడ్డి,గండ్ర శ్రీకాంత్ రావు, సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు గొల్ల తిరుపతి, పోలోజు శ్రీనివాస్ ,జితేందర్,మెరుగు నరేష్ గౌడ్,ఉదయ్ గౌడ్, గుమ్ముల వెంకటేష్ ,గాజుల లక్ష్మణ్ ,నరేష్ దావుల శశి నాయకులను అరెస్టయినవారిలో ఉన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే టైం వచ్చింది: బిజెపి



మధిర డిసెంబర్27 ప్రజా పాలన ప్రతినిధితెలంగాణ వస్తే అందరికి కొలువులు వస్తాయి అని నమ్మిన నిరుద్యోగులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం నిరాశ మిగిల్చింది. తెరాస ప్రభుత్వం నిర్లక్ష వ్యాఖరికి తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ గారు 27న తలపెట్టిన లినిరుద్యోగల దీక్షలి కార్యమానికి పిలునివ్వటంతో ఈ రోజు మధిర లోబిజెపి నాయకులను అక్రమ అరెస్టులు చేసినారు. ఈ అక్రమ అరెస్టులను బిజెపి నాయకులు ఖండిస్తూన్నారు అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే టైం వచ్చింది అని వారు తెలిపారు. అరెస్ట్ అయినవారిలో బిజెపి రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలివేరు సాంబశివరావు, మధిర రూరల్ మండల ఇంచార్జి రామిశెట్టి నాగేశ్వరావు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కాసిన నాగభూషణం, మధిర పట్టణ ప్రధాన కార్యదర్శి పగడాల నాగేంద్రబాబు,బిజెపి నాయకులు కనపర్తి ప్రకాష్, బొడ్డు మాదవసాయి, మైనార్టీ మోర్చా గౌసుద్దీన్ అరెస్టు అయినవారిలో ఉన్నారు.

## ఆలేరులో రచ్చబండ కు వెల్లే కాంగ్రెస్ నాయకుల అరెస్టు





యాదాద్రి భువనగిరి జిల్లా 27 డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: కాంగ్రెస్ నాయకులను సోమవారం నాడు అరెస్ట్ చేసిన ఆలేరు పోలీసులు. తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రైతులతో రచ్చబండ కార్యక్రమం లో భాగంగా ఆలేరు నుండి ఎర్రబెల్లికి బయలుదేరిన కాంగ్రెస్ కార్యకర్తల ను ఆలేరు పోలీసులు అరెస్టు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి మరియు పలువురు కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని పలువురు నాయకులు తీవ్రంగా ఖండిచారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యం కాదు అని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల కొరకు చేసే పలు కార్యక్రమాలను అడ్డుకొని ఈ విధంగా అక్రమ అరెస్టులను చేయడం ప్రజలు ఖండిస్తున్నారని వాపోయారు. రాబోయే రోజులలో ప్రస్తుతం పదవిలో ఉన్న పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజు వస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు.

## ముందస్తు పట్టణ కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్ట్



మధిర డిసెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలో టౌన్ పోలీస్ స్టేషన్ లోటిపిసిసి అధ్యక్షుడు లిరేవంత్ రెడ్డిలి మరియు మధిర నియోజకవర్గ శాసనసభ్యులు లిమల్లు భట్టి విక్రమార్కలి గారి పిలుపు మేరకు గజ్వేల్ నియోజకవర్గం ఎర్రవెల్లిలో జరుగుతున్న కాంగ్రెస్ రచ్చబండ కార్యక్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి మధిర టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు పట్టణ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ ఖబడ్దార్ అక్రమ అరెస్ట్ నిరసిస్తూ రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవడం తప్పదని వారు తెలిపారుమధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ లికోన ధనికుమార్‌లి మధిర పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిషేక్ జహంగీర్‌లి మధిర పట్టణ %ఎ% సెల్ అధ్యక్షుడు లిగద్దల లాలయ్యాలి, కాంగ్రెస్ నాయకులు లిఆదిమూలం శ్రీనివాస్ రావు, వంశీలి లను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు

## జనసేన పార్టీ నాయకులు శంకర్ గౌడ్ జన్మదిన వేడుకలు







బోనకల్ డిసెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ నేమురి శంకర్ గౌడ్ జన్మదిన వేడుకలు మధిర నియోజవర్గం జనసేన పార్టీ నాయకులు తాళ్లూరి డేవిడ్ ఆధ్వర్యంలో బోనకల్ ఓల్డ్ ఏజ్ హోమ్ లో కేక్ కట్ చేసుకుని ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా శంకర్ గౌడ్ జన్మదినం సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ శంకర్ గౌడ్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు అన్నారు. పండ్లు పంపిణీ చేసిన వారికి ఓల్డ్ ఏజ్ హోమ్ వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మధిర నియోజవర్గ విద్యార్థి విభాగ నెంబర్స్ గంధ ఆనంద్ వినయ్ , ఎస్ కె జానీ బాబా, ఎస్ కే బాజీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# చిరు దోశ గురించి ఎక్కువగా తెలియదు: చరణ్




రామ్ చరణ్ ప్రస్తుతం ఆర్ ఆర్ ఆర్ ప్రమోషన్స్ తో బిజీగా ఉన్నాడు. ఎన్టీఆర్ తో కలిసి దేశ వ్యాప్తంగా ప్రమోషన్ లో భాగంగా తిరిగేస్తున్నాడు. దేశంలోని ముఖ్య నగరాల్లో ప్రీ రిలీజ్ ఈవెంట్ లు మరియు ప్రెస్ మీట్ లు ఇంటర్వ్యూలు ఇలా అనేక రకాలుగా సినిమా ప్రమోషన్స్ లో పాల్గొంటున్నాడు.రామ్ చరణ్ గురించి ఇతర యూనిట్ సభ్యుల గురించి ప్రత్యేకంగా తెలుసుకోవడానికి ఏమీ లేదు. వారందరు కూడా స్టార్స్ కాబట్టి ఎక్కువగా వారు సినిమాల గురించి మాట్లాడుతూ సినిమాకు సంబంధించిన విషయాలను షేర్ చేస్తూ ఉన్నారు. కాని తాజాగా రామ్ చరణ్ తమ ఇంట్లో ఉండే చిరు దోశ గురించి మాట్లాడాడు. అమ్మ చేసే చిరు దోశ అంటే నాకు చాలా ఇష్టం అన్నట్లుగా రామ్ చరణ్ చెప్పుకొచ్చాడు.ఇంట్లో అందరికి కూడా అమ్మ చేతి తో ఇచ్చే చిరు దోశ అంటే ఇష్టం అన్నట్లుగా రామ్ చరణ్ చెప్పుకొచ్చాడు. అయితే ఆ దోశ ను నేను తినడమే తప్ప దాన్ని ఎలా చేస్తుంది.. ఏం ఉపయోగిస్తుంది అనే విషయాలను తెలుసుకోలేదు. ఎప్పుడు కూడా నేను అమ్మను ఆ విషయాలను అడగలేదు అన్నట్లుగా రామ్ చరణ్ చెప్పుకొచ్చాడు.ఇంట్లో అంతా కూడా స్వీట్స్ ను ఎక్కువగా తినేందుకు ఆసక్తి చూపిస్తూ ఉంటారు. నేను కూడా స్వీట్స్ తింటాను కాని ఎక్కువగా నాకు స్పైసీ ఫుడ్ అంటే ఇష్టం అన్నట్లుగా చెప్పుకొచ్చాడు. ఇంట్లో అందరి కంటే ఎక్కువ స్పైసీగా తినేది నేను. నాకు మాంసాహారం కంటే శాకహారం అంటే ఎక్కువ ఇష్టం. మాసాహారం లో హైదరాబాదీ బిర్యానీ అంటూ భలే ఇష్టం అన్నట్లుగా చెప్పుకొచ్చాడు.రామ్ చరణ్ ఆర్ ఆర్ ఆర్ సినిమా విడుదలకు ముందే శంకర్ దర్శకత్వంలో సినిమా ను మొదలు పెట్టాడు. ఆ సినిమాకు సంబంధించిన మొదటి రెండు షెడ్యూల్స్ పూర్తి అయ్యాయి. మొదటి షెడ్యూల్ ను పుణె లో నిర్వహించగా.. రెండవ షెడ్యూల్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. రెండవ షెడ్యూల్ తర్వాత రామ్ చరణ్ ఆర్ ఆర్ ఆర్ ప్రమోషన్స్ తో బిజీ అయ్యాడు. రామ్ చరణ్ 2023 సంవత్సరంలో శంకర్ మూవీతో రాబోతున్నాడు. 2022 లో రామ్ చరణ్ మరో మూవీ కూడా ప్రారంభం అవ్వబోతుందని అంటున్నారు. ఇప్పటికే ఒక యంగ్ దర్శకుడికి చరణ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగింది. ప్రముఖ నిర్మాణ సంస్థ ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ ను చేయిస్తున్నట్లుగా తెలుస్తోంది.

# 20 రోజుల్లో 'రాధేశ్యామ్'
## బీజీఎమ్ సాధ్యమేనా థమన్..?




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన తాజా చిత్రం ''రాధేశ్యామ్''. రాధాకృష్ణ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని 2022 జనవరి 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్స్ లో విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రచార కార్యక్రమాల్లో బిజీగా ఉన్నారు. ఇప్పటికే రిలీజ్ చేయబడిన పాటలు విశేష స్పందన తెచ్చుకున్నాయి. ఇప్పుడు రీరికార్డింగ్ మీద ఫోకస్ పెట్టిన చిత్ర బృందం.. దీని కోసం ఎస్ఎస్ థమన్ ను రంగంలోకి దింపింది.'రాధే శ్యామ్' చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. సౌత్ నార్త్ ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా ఈ సినిమాకు మ్యూజిక్ రెడీ చేసిన సంగతి తెలిసిందే. నాలుగు దక్షిణాది భాషలకు జెస్టిన్ ప్రభాకరన్ సంగీతం సమకురొస్తే.. మిథున్ – అను మాలిక్ – మనన్ భరద్వాజ్ హిందీ వెర్షన్ కు మ్యూజిక్ అందిస్తున్నారు. అయితే తెలుగు తమిళ మలయాళ కన్నడ వెర్షన్స్ కు ఆర్.ఆర్ అందించే బాధ్యతను థమన్ మీద పెట్టారు.థమన్ 'రాధే శ్యామ్' కు నేపథ్య సంగీతాన్ని అందిస్తున్నారనే విషయాన్ని మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా థమన్ ట్వీట్ చేస్తూ.. "ప్రేమతో !! ఈ చిత్రం ప్రేమతో నిండి ఉంది. వాలెంటైన్స్ డేని ప్రపంచమంతా కాస్త ముందుగానే జరుపుకుంటుంది. మళ్లీ మళ్లీ మళ్లీ ప్రేమలో పడిపోతాం" అని పేర్కొన్నారు. అయితే విడుదల మూడు వారాలే సమయం ఉంది.. ఇంత తక్కువ టైంలో ఆర్.ఆర్ వేరే మ్యూజిక్ డైరెక్టర్ తో ఎలా చేయించగలరని పలువురు సందేహాలు వ్యక్తం చేశారు.ఇదే విషయం పై ఓ ప్రభాస్ అభిమాని సోషల్ మీడియా వేదికగా తమన్ ని ప్రశ్నించారు. "20 రోజుల డెడ్ లైన్ తో సినిమా మొత్తానికి %దీ+వీ% కంపోజ్ చేయడం సాధ్యమేనా.. అది కూడా మాగ్నమ్ ఓపస్ 'రాధే శ్యామ్' చిత్రానికి" అని ట్వీట్ చేశారు. దీనికి థమన్ స్పందిస్తూ.. "అవును సినిమా కంటెంట్ నిజం అయినప్పుడు.. మనం దానిని పూర్తి చేయగలం. ఎంత వరకైనా వెళ్లి లక్ష్యాలను చేరుకోగలం. 'రాధే శ్యామ్' బ్లాక్ బస్టర్. ఇది మాత్రం ఫిక్స్" అని సమాధానమిచ్చారు.బ్యాక్ గ్రౌండ్ స్కోర్ స్పెషలిస్ట్ గా పేరు తెచ్చుకున్న తమన్.. ఇటీవల 'క్రాక్' 'వకీల్ సాబ్' 'అఖండ' చిత్రాలకు తన ఆర్.ఆర్ తోనే ప్రాణం పోశారు. ఇప్పుడు 'రాధే శ్యామ్' చిత్రానికి కూడా అదిరిపోయే నేపథ్య సంగీతం కోసం ఆల్రెడీ తమన్ వర్క్ స్టార్ట్ చేశాడు. మరి ఇది ఏ స్థాయిలో ఉంటుందో చూడాలంటే సంక్రాంతి వరకు ఆగాల్సిందే. కాగా పీరియాడికల్ లవ్ డ్రామాగా తెరకెక్కిన 'రాధే శ్యామ్' చిత్రంలో ప్రభాస్ సరసన పూజాహెగ్డే హీరోయిన్ గా నటించింది. కృష్ణంరాజు సమర్పణలో యూవీ క్రియేషన్స్ – టీ సిరీస్ ఎంటర్టైన్మెంట్స్ – గోపీ కృష్ణ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ అందించగా.. రవీంధర్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేశారు. కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటింగ్ బాధ్యతలు స్వీకరించారు.

# సమంత ఐటెం సాంగ్ నెం.1 గా నిలవడం పెద్ద విషయం



2020 సంవత్సరంలో యూట్యూబ్ మ్యూజిక్ విభాగంలో అల్లు అర్జున్ అల వైకుంఠపురంలో సినిమా టాప్ లో నిలిచింది. సినిమాలోని పలు పాటలు చాలా నెలల పాటు ట్రెండ్డింగ్ లోనే ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయి సింగర్స్ మరియు మ్యూజిక్ ఆల్బమ్స్ తో పోటీ పడ్డ అల వైకుంఠపురంలో మ్యూజిక్ ఆల్బం కు ఏమాత్రం తగ్గకుండా అల్లు అర్జున్ పుష్ప సినిమా మ్యూజిక్ ఆల్బం కూడా ఆహా అన్నట్లుగా యూట్యూబ్ లో రచ్చ చేస్తోంది.భారీ ఎత్తున యూట్యూబ్ లో వ్యూస్ ను దక్కించుకుంటున్న పుష్ప పాటలు 2021 చివర్లో టాప్ 100 లో స్థానం దక్కించుకున్నాయి. ఈమధ్యే వచ్చినా కూడా ఈ ఏడాది ఆరంభం నుండి వచ్చిన పాటలను మ్యూజిక్ ఆల్బం లను వెనక్కు నెట్టి పుష్ప టాప్ లో నిలిచాయి.పుష్ప సినిమా లోని ఐటెం సాంగ్ ప్రస్తుతం గ్లోబల్ లోనే నెం.1 గా యూట్యూబ్ లో కొనసాగుతూ వస్తోంది. యూట్యూబ్ లో ఒక తెలుగు సాంగ్ నెం.1 స్థానంలో ఎక్కువ కాలం ఉండటం చాలా అరుదుగా జరుగుతుంది. పుష్ప ఐటెం సాంగ్ కు ఆ ఛాన్స్ దక్కింది. పుష్ప ఐటెం సాంగ్ లో సమంత నటించడంతో పాటు దేవి శ్రీ ప్రసాద్ చాలా ఆకట్టుకునే ట్యూన్ ను ఇవ్వడం.. పాడిన సింగర్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకునేలా పాడటం వల్ల ఇప్పుడు టాప్ లో ఉంది.తెలుగు లోనే కాకుండా ఇతర భాషల్లో కూడా ఈ పాట సూపర్ హిట్ అయ్యింది. కేవలం పుష్ప ఐటెం సాంగ్ ఊ అంటావా ఊఊ అంటావా మావా పాట మాత్రమే కాకుండా శ్రీవల్లి మరియు సామి సామి పాటలు కూడా యూట్యూబ్ లో గ్లోబల్ స్థాయిలో టాప్ 100 జాబితాలో చోటు దక్కించుకున్నాయి.యూట్యూబ్ లో 100 పాపులర్ సాంగ్స్ జాబితాలో ఊ అంటావా ఊఊ అంటావా పాట నెం.1 గా నిలిచింది. శ్రీవల్లి పాట 22 వ స్థానంలో నిలిచింది. సామి సామి తమిళ వర్షన్ ఈ జాబితాలో 25 వ స్థానంలో నిలవడం విశేషం. ఊ అంటావా ఊఊ అంటావా హిందీ వర్షన్ కు 42వ స్థానం దక్కింది. సామీ సామీ తెలుగు వర్షన్ కు 51వ స్థానం దక్కింది. చివరగా సామి సామి తెలుగు లిరికల్ వీడియోకు 68 వ స్థానం దక్కింది.మొత్తానికి పుష్ప కు సంబంధించిన పాటలే ఏకంగా ఆరు స్థానాలను దక్కించుకున్నాయి. సమంత ఐటెం సాంగ్ నెం.1 గా నిలవడం పెద్ద విషయం. దేవి శ్రీ ఐటెం సాంగ్ తెలుగు మరియు హిందీ వర్షన్ లు రెండు కూడా టాప్ 100 లో చోటు దక్కించుకున్నాయి. మొత్తానికి పుష్ప సినిమా విజయంలో ఈ పాటలు ఎంత కీలక పాత్ర పోషించాయో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.

# సుకుమార్ తో 3 నెలల్లో సినిమా పూర్తి చేస్తా: బాలయ్య



నందమూరి బాలకృష్ణ "అఖండ" సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నారు. బోయపాటి శ్రీను – బాలయ్య కాంబినేషన్ మీదున్న నమ్మకాన్ని నిలబెడుతూ ఈ హ్యాట్రిక్ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసింది. సక్సెస్ జోష్ లో ఉన్న నటసింహం.. తన తదుపరి చిత్రాన్ని గోపీచంద్ మలినేని దర్శకత్వంలో చేయనున్నారు. తెలిసిందే.ఇదే క్రమంలో అనిల్ రావిపూడితో ఓ మూవీ చేయనున్నారు. అయితే సుకుమార్ తో ఒక సినిమా చేయడానికి బాలయ్య ఉత్సాహంగా ఉన్నారని తెలుస్తోంది.బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న "అన్ స్టాపబుల్" టాక్ షోకి 'పుష్ప' టీమ్ గెస్టులుగా హాజరయ్యారు. స్టార్ డైరెక్టర్ సుకుమార్ తో పాటుగా హీరోహీరోయిన్లు అల్లు అర్జున్ – రష్మిక మందన్నా ఈ ప్రత్యేక కార్యక్రమంలో సందడి చేశారు. ఆహా ఓటీటీలో ఆదివారం నుంచి స్ట్రీమింగ్ అవుతున్న ఈ ఎపిసోడ్ విశేష స్పందన తెచ్చుకుంటోంది. ఇప్పటి వరకు వచ్చిన ఎపిసోడ్స్ లలో ఎంటర్టైన్మెంట్ పరంగా ఇదే బెస్ట్ అని కామెంట్స్ వస్తున్నాయి.సుకుమార్ ని సుక్కూ అని పిలుస్తా అని బాలయ్య అడగడం.. తనదైన శైలిలో 'తగ్గేదే లే' అనే డైలాగ్ చెప్పి తొడ కొట్టడం.. 'పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా ఫైరూ..' అని చెప్పడం.. రష్మిక – సుకుమార్ లతో కలిసి 'సామీ సామీ' స్టెప్పులు వేయడం ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా సుకుమార్ దర్శకత్వంలో మూడు నెలల్లోనే సినిమా కంప్లీట్ చేస్తానని బాలకృష్ణ చెప్పడం అభిమానులను ఉత్సాహపరిచింది.'ఆరేసుకోబోయి' 'ఆకుచాటు పిందె తడిసే' తరహా ప్యూర్ కమర్షియల్ సినిమా చేసే అవకాశం ఉందా? అని సుకుమార్ ను బాలయ్య ప్రశ్నించగా.. 'మీరు అవకాశం ఇస్తే చేస్తా' అని సుక్కూ నవ్వుతూ బదులిచ్చారు. దీనికి బాలయ్య స్పందిస్తూ.. "సరే.. మూడే నెలల్లో తీసేద్దాం. మీకున్న కన్ఫ్యూజన్ కి నాకున్న క్లారిటీకి మూడు నెలల షెడ్యూల్ చాలు. మూడు నెలల్లో వెండితెర మీద బొమ్మ పడాల్సిందే.. తగ్గేదే లే" అని అన్నారు.ఇదే క్రమంలో అల్లు అర్జున్ సమక్షంలో మరోసారి ఈ విషయాన్ని ప్రస్తావించారు బాలకృష్ణ. "పుష్ప 2 అయినపోయిన తర్వాత వచ్చే ఏడాది సుక్కూ నేను కలిసి మూడే నెలల్లో ఓ సినిమా చేయబోతున్నాం. దసరాకు కొబ్బరికాయ.. క్రిస్మస్ కు గుమ్మడికాయ.. సంక్రాంతి రిలీజ్ అంతే.." అని బాలయ్య అన్నారు. దీనికి బన్నీ స్పందిస్తూ.. 'మీ చేతిలో పడితే కానీ సుకుమార్ సెట్ అవ్వడు' అని ఫన్నీగా అన్నారు.ఈ మాటలు నిజమై బాలయ్య – సుక్కూ కాంబోలో ఈ సినిమా చేస్తే బాగుంటుందని నందమూరి అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పటికే ఎన్టీఆర్ తో 'నాన్నకు ప్రేమతో' సినిమా చేసిన సుకుమార్.. మరి రాబోయే రోజుల్లో నందమూరి బాలకృష్ణ తో కూడా మూవీ చేస్తారేమో చూడాలి.

# ఆ సమయంలో నేను చాలా బాధ పడ్డాను: శ్రుతీహాసన్



సీనియర్ హీరో కమల్ హాసన్ కరోనా బారిన పడి పూర్తిగా కోలుకున్నారు. మళ్ళీ సెట్ పైకి వచ్చి గ్యాప్ లేకుండా షూట్ లో పాల్గొనడానికి ఫుల్ డేట్స్ కేటాయించాడు. కమల్ నటిస్తున్న తాజా సినిమా 'విక్రమ్'. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. అయితే, ఈ విషయంపై శ్రుతీహాసన్ స్పందిస్తూ 'కరోనా మహమ్మారి పూర్తిగా ఇంకా తగ్గలేదు, కాబట్టి అందరూ కరోనాను తేలికగా తీసుకోవద్దు' అంటూ శ్రుతీహాసన్ చెప్పుకొచ్చింది.శ్రుతీహాసన్ మాటల్లోనే.. "కరోనాకి సరైన చికిత్స అనంతరం నాన్నగారు (కమల్ హాసన్) కోవిడ్ నుంచి పూర్తిగా కోలుకున్నారు. ఆయన త్వరగా కోలుకున్నందుకు మేము చాలా హ్యాపీగా ఫీలయ్యాం. అయితే, కరోనాను ఎవరూ తేలికగా తీసుకోవద్దు. కరోనా కారణంగా నా ఫ్రెండ్‌ని కోల్పోయాను. ఆ సమయంలో నేను చాలా బాధ పడ్డాను. మనం జాగ్రత్తగా ఉండాలి. అందరూ తప్పకుండా వ్యాక్సిన్ వేయించుకోవాలని కోరుతున్నాను" అంటూ శ్రుతీహాసన్ తెలిపింది.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989